జనం గుండె చప్పుడు

# మహానాడు


www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 17, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## కేంద్ర మంత్రి పాటిల్‌ని కలిసిన సీఎం చంద్రబాబు నాయుడు

**ఢిల్లీ,మహానాడు:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జల శక్తి మంత్రివర్యులు సి.ఆర్.పాటిల్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టుకు భారీ ఎత్తున నిధులు కేటాయింపునకు తోడ్పడినందుకుగాను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీలు పాల్గొన్నారు.



- గణపతి విగ్రహం వద్ద అపచారం
- చెప్పులతో తిరుగుతూ చికెన్ బిర్యానీ తింటున్న ముస్లిం మహిళలు
- భక్తుల తిరుగుబాటుతో పారిపోయిన వైనం
- కళ్లు మూసుకున్న శ్రీశైలం ఆలయ అధికారులు
- సోషల్‌మీడియా వైరల్ అవుతున్న చికెన్ బిర్యానీ
- దేవాలయ అధికారులపై హిందూ సంస్థల ఆగ్రహం
- ఆలయాల్లో అన్యమతస్తుల లెక్క తేల్చరా?
- ఆలయ ఉద్యోగులు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకివ్వరు?
- ఉద్యోగులకు సర్కారు భయపడుతోందా?
- దేవదాయశాఖ నిద్రపోతోందా?
- ఎల్వీ ఆదేశాలు ఏమైనట్లు?
- సోషల్‌మీడియాలో శివమెత్తుతున్న హిందూ సంస్థలు

## హవ్వ.. శ్రీశైలం శిఖరం వద్ద చికెన్ బిర్యానీలా?

(మార్తి సుబ్రహ్మణ్యం)

శ్రీశైల శిఖర దర్శనే పునర్జన్మ నవిద్యతే.. శ్రీశైల శిఖర దర్శనం అయితే ఇక పునర్జన్మ ఉండదని దాని భావన. అలాంటి శ్రీశైల శిఖర సమీపంలోని, గణపతి విగ్రహం వద్ద జరిగిన ఘోర అపచారం.. దేవదాయశాఖ నిర్లక్ష్యం.. హిందువుల ఆగ్రహానికి దారితీసింది. విగ్రహ ప్రాంతంలో పలువురు ముస్లిం మహిళలు ఎంచక్కా విగ్రహ అరుగులపై కూర్చుని, చికెన్ బిర్యానీ తింటున్న వీడియో హిందువుల ఆగ్రహానికి కారణమయింది. కాళ్లకు చెప్పులతో విగ్రహ ప్రాంతంలో తిరగడంతో శివభక్తులు శివమెత్తుతున్నారు. ఇది హిందూ దేవాలయాలంటే పాలకుల లెక్కలేనితనానికి నిదర్శనమంటూ, హిందూ సంస్థలు దేవదాయశాఖను సోషల్‌మీడియాలో ఏకిపారేస్తున్నాయి.

శ్రీశైల శిఖరం సమీపంలోని గణపతి విగ్రహం వద్ద.. హిందువుల మనోభావాలు గాయపడే దారుణమైన అపచారం చోటుచేసుకుంది. పలువురు ముస్లిం మహిళలు బురఖాలు వేసుకుని, అక్కడికి చెప్పులతో వెళ్లారు. మిగతా.. 2లో





## పారిశ్రామికాభివృద్ధిపై పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో టాస్క్‌ఫోర్స్

- టాస్క్ ఫోర్స్ ఛైర్మన్‌గా సీఎం చంద్రబాబు, కో ఛైర్మన్‌గా టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్
- సీఎం చంద్రబాబుతో టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ భేటీ - రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ
- సిఐఐ ప్రతినిధులతోను ముఖ్యమంత్రి సమావేశం - అమరావతిలో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం
- రాజధానిలో ఇంటర్నేషన్‌లా స్కూలు ఏర్పాటుపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో చర్చ

**అమరావతి,మహానాడు:**

రాష్ట్రానికి పెట్టుబడుల సాధనకు, వేగవంతమైన పారిశ్రామికాభివృద్ధి సాధించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు సంస్థల ఏర్పాటుకు చంద్రబాబు చర్చలు జరిపారు. ఇందులో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్-విజన్ 2047 రూపకల్పనపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. ఈ టాస్క్‌ఫోర్స్‌లో దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, బిజినెస్ సెక్టార్ ప్రముఖులు, ఆయా రంగాల్లో నిపుణులు ఉండనున్నారు. ఈ టాస్క్‌ఫోర్స్‌కు ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, ప్రముఖ వ్యాపార సంస్థ అయిన టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్ కో ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

శుక్రవారం సచివాలయంలో టాటా ఛైర్మన్‌తో భేటీ సందర్భంగా ఈ అంశంపై చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై చర్చించారు. ప్రత్యేకమైన విజన్ ద్వారా 2047 నాటికి ఎపిని నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విజన్ ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తోంది. మిగతా.. 2లో

- అన్నక్యాంటీన్లకు సంబంధం లేకుండానే కొత్త ప్రయోగం
- దాతల సాయంతో అన్న క్యాంటీన్ల తరహా క్యాంటీన్లు
- గ్రామీణ ప్రాంతాల్లో గాంధీజయంతి నాటికి క్యాంటీన్లు
- ప్రతిరోజూ 200 మంది పేదలకు ఉచిత భోజనం
- దటీజ్..రఘురామకృష్ణంరాజు

## రఘురామరాజు 'ఉండి క్యాంటీన్లు'

**ఉండి,మహానాడు:**

ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు రూటే సెపరేటు. ఆయన ఏం చేసినా అందులో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఇప్పుడు రాష్ట్రంలో ఆదరణ లభిస్తున్న అన్న క్యాంటీన్, ఆయన ఉండి నియోజకవర్గ పరిధిలో లేదు. దానితో అప్పటివరకూ వేచిచూడకుండా.. తన నియోజకవర్గ ప్రజల కోసం తానే ఒక క్యాంటీన్‌కు నడుంబిగించారు. రోజుకు 200 మందికి ఉచిత భోజనం కోసం ప్రణాళిక రూపొందించారు. తన వ్యక్తిగత నిధులు-దాతల సాయంతో ఈ క్యాంటీన్‌ను, గాంధీజయంతి నాటికి ప్రారంభించాలన్నది తన ఆలోచన అని రఘురామ కృష్ణంరాజు మిగతా.. 10లో



- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్‌రావు?
- ఆరెస్సెస్ ఓటు ఆయనకే
- పార్టీకి సంఘవాసనలు కోసమేనా?
- మళ్లీ సంఘ మూలాలకు బీజేపీ
- అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, అర్వింద్, రఘునందన్
- సంఘ్ మూలాలు ఉన్న వారివైపే ఆరెస్సెస్ చూపు
- ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి నో చాన్స్?
- అయినా ఈటల ఆశలు సజీవం
- బీసీ కార్డుతో ఢిల్లీలో జోరుగా యత్నాలు

## 'రామచంద్రుడి'కే కమల కిరీటం?

2లో



## ఆస్పత్రుల మెరుగైన పనితీరు కోసం 30 అంశాల కార్యాచరణ ప్రణాళిక




- ప్రభుత్వాసుపత్రుల్లో సానుకూల వాతావరణం మరియు భావన కల్పించేందుకు చర్యలు
- సరైన నిర్వహణ, పారిశుధ్యం, అవాంతరాలు లేని ఓపీ సేవలు, హాజరుపై దృష్టి
- వైద్యులు, రోగనిర్ధారణ పరికరాలు & యంత్రాల పనితీరును పర్యవేక్షణ
- అన్ని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులలో అందుబాటులో సూపర్ స్పెషాలిటీ సేవలు
- అన్ని ఆసుపత్రుల్లో అధునాతన శస్త్ర చికిత్సలు, అవయవ మార్పిడి చికిత్సలు
- మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు కోసం ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్వల్ప, మధ్య , దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళిక
- వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్


6లో

## నింగిలోకి దూసుకెళ్లిన ఎస్ఎస్ఎల్వీ డి3

**తిరుపతి,మహానాడు:**

తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని షార్ నుంచి ఎస్ఎస్ఎల్వీ డి3 నింగిలోకి దూసుకెళ్లింది. ఇస్రో చేపట్టిన ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృత్తి విపత్తులను పర్యవేక్షణ చేయనుంది.





03

అగ్రి గోల్డ్ భూములను స్వాహా చేసిన వారెందరో..



03

నువ్వేం చేస్తున్నావో అన్నీ మా దగ్గర చిట్టా ఉంది



04

అన్న క్యాంటీన్‌లతో ఆకలికి ఫుల్‌స్టాప్



04

బాబాయ్ పవన్ కోసం పిఠాపురంలో అబ్బాయ్ అపోలో ఆసుపత్రి



## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం తథ్యం

- కేసీఆర్‌కు ఏఐసీసీ, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, కవితకు రాజ్యసభ సీటు ఖాయం
- కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ దాగుడు మూతల వ్యవహారం జగమెరిగిన సత్యం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**ఢిల్లీ,మహానాడు:**

అతి త్వరలో కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం తథ్యం. కేసీఆర్‌కు ఏఐసీసీ, కేటీఆర్‌కు పీసీసీ చీఫ్, కవితకు రాజ్యసభ సీటు ఖాయం. బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీల సొంతం. కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం?

బీఆర్ఎస్‌ను విలీనం చేసుకుంటే బెయిల్ వస్తుందనడం మూరత్వం. ఆప్ పార్టీని విలీనం చేసుకుంటేనే సిసోడియాకు బెయిల్ వచ్చిందా? బాధ్యతాయుత పదవుల్లో ఉంటూ న్యాయస్థానాలపై బురద మిగతా.. 10లో

## త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తా...

- ఇండస్ట్రీ, సర్వీస్ రంగాల్లో విస్తరించే సత్తా గల నగరం...
- ఫోర్త్ సిటీ ఏర్పాటులో మీ విజన్ అద్భుతం...
- హైదరాబాద్‌లో పెట్టుబడులకు సానుకూలత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియూ

**ఢిల్లీ,మహానాడు:**

ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. త్వరలోనే తన



బృందంతో కలిసి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తానని ఆయన వెల్లడించారు. యాంగ్ లియూ నేతృత్వంలోని ఫాక్స్ కాన్ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం సమావేశమైంది.

హైదరాబాద్ నగరానికి ఉన్న చరిత్ర.. పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత, అద్భుతమైన వాతావరణ పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ళ కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన మిగతా.. 10లో



ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ. చిత్రంలో టీడీపీ లోక్‌సభసభపక్షనేత కృష్ణదేవరాయలు, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావు, కనకమేడల రవీందర్.

## పారిశ్రామికాభివృద్ధిపై పారిశ్రామిక వేత్తలు, నిపుణులతో టాస్క్‌ఫోర్స్

(మొదటిపేజీ తరువాయి..)
దీనిలో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ పనిచేస్తుంది.

విశాఖలో టీసీఎస్ డెవల్మెంట్ సెంటర్ ఏర్పాటు, రాష్ట్రంలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ విస్తరణ తో పాటు పలు అంశాలపై టాటా గ్రూప్ చైర్మన్ తో ముఖ్యమంత్రి ఆకర్షణకు తాము తెస్తున్న నూతన పారిశ్రామిక విధానంపై సీఐఐ ప్రతినిధులతో సీఎం చర్చించారు.

అమరావతిలో సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటేటివ్ నెస్ సంస్థ ఏర్పాటుకు ఈ సిఐఐ ముందుకు వచ్చింది. అమరావతిలో సిఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఆన్ కాంపిటేటివ్ సంస్థ



చంద్రబాబు చర్చించారు. ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోన్న సోలార్ పవర్, టెలీకమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపైనా టాటా గ్రూప్ చైర్మన్ తో సీఎం చంద్రబాబు చర్చించారు.

అనంతరం సీఐఐ బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం అయింది. సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ అధ్యక్షతన వచ్చిన సిఐఐ ప్రతినిధి బృందంతో సిఎం సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఏర్పాటుపై చర్చించారు. దీనిలో టాటా గ్రూప్ భాగస్వామి కానుంది. అనంతరం బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు సిఎంను కలిశారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా, కౌన్సిల్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అమరావతిలో ఇంటర్నేషన్ లా స్కూలు ఏర్పాటుపై సీఎంతో చర్చించారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి ఆర్బిట్రేషన్ సెంటర్ కూడా ఏర్పాటు కానుంది.

## నేడు ఐఎంఏ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

- అమానవీయమైన ఘటనను అందరూ ఖండిద్దాము
- రక్షణ లేకపోతే వైద్య సేవలు అందించలేం
- చట్టాలను కఠినంగా అమలు చేయాలి
- ఐఎంఏ వైద్యుల డిమాండ్

**గుంటూరు,మహానాడు:** కోల్కతా వైద్య విద్యార్థిని హత్య ఘటన అత్యంత అమానవీయమైనదని సమాజంలోని ప్రతి ఒక్కరూ దీన్ని ఖండించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ వైద్యులు కోరారు. విద్యార్థిని పై జరిగిన అత్యాచార హత్య ఘటనను నిరసిస్తూ శనివారం గుంటూరులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

శుక్రవారం స్థానిక గుంటూరు మెడికల్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, డాక్టర్ బూసిరెడ్డి నరేంద్ర రెడ్డి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు (ఎలెక్ట్ ) డాక్టర్ నందకిషోర్, డాక్టర్ పి విజయ,డాక్టర్ హరిత తదితరులు...వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను, చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులపై దాడులు అధికమవుతున్నాయని, చివరకు హత్యలు చేసే పరిస్థితి ఏర్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటువంటి పరిస్థితుల్లో రోగులకు వైద్య సేవలను ఎలా




అందించగలమని ప్రశ్నించారు. రక్షణగా కట్టిన చట్టాలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

శనివారం ఉదయం 9 గంటలకు లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ సర్కిల్ నుంచి గుంటూరు సమగ్ర సర్వజన ఆసుపత్రి వరకు శాంతియుత ర్యాలీని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విలేకరుల సమావేశంలో ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు డాక్టర్ వెలగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ బాలినేని సాయి కృష్ణ,ఏపీ డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుబ్బ నాయుడు, ఏపీ జూడ ల సంఘం ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హవ్వ.. శ్రీశైలం శిఖరం వద్ద చికెన్ బిర్యానీలా?

(మొదటిపేజీ తరువాయి..)
మామూలుగా ఏ దేవాలయ ప్రాంతాల్లోనయినా, భక్తులను చెప్పులతో లోపలికి వెళ్లనీయరు. అలాంటిది ఆ ముస్లిం మహిళల బృందం చెప్పులతోనే లోపలికి వెళ్లింది. వెళ్లడమే కాదు. తమతో తెచ్చుకున్న చికెన్ బిర్యానీ పార్శిళ్లను, అక్కడి విగ్రహం అరుగు మీద కూర్చుని ఎంచకా తినడాన్ని అక్కడున్న శివభక్తులు చూసి, నిలదీశారు.

గుడిలో మాంసం తినకూడదని తెలియదా? మీరు మనుషులా? పశువులా? అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అంటూ తిట్ల పురాణం అందుకున్నారు. దానితో తమకు తెలియదని అమాయకంగా సమాధానం చెప్పిన వారిపై , మహిళా భక్తులు విరుచుకుపడ్డారు. మీ మసీదుల్లో కూడా ఇలాగే తింటారా అని వాగ్వాదానికి దిగారు. అసలు మిమ్మల్ని చెప్పులతో లోపలికి ఎవరు రానిచ్చారంటూ మండిపడ్డారు.

అయితే చేసిన తప్పుకు పశ్చాత్తపంతో క్షమించమని కోరడం బదులు, ఆ బృందం మహిళా భక్తులతో వాగ్వాదానికి దిగారు. చివరాఖరకు శివమెత్తిన భక్తుల ఆగ్రహానికి తాళతాక, చెప్పులతో అక్కడికి వచ్చిన ముస్లిం మహిళల బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ దృశ్యాలన్నీ సోషల్‌మీడియాలో వెలుగుచూసినవే. ఎవరో చేసిన ఆరోపణలు కావు. అసలు ముస్లిం మహిళల బృందం బురఖా వేసుకుని, చెప్పులతో విగ్రహం వద్దకు వెళుతున్నా అడ్డుకోకుండా అక్కడున్న సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తుంది? అక్కడ సెక్యూరిటీ ఉన్నట్లా? లేనట్టా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఈ వీడియో వైరల్ కావడంతో హిందూ సంస్థలు భగ్గుమంటున్నాయి. హిందూ ఆలయాలకు భద్రత లేదనడానికి.. శ్రీశైలంలో ముస్లిం మహిళలు చికెన్ బిర్యానీ తిన్న సంఘటనే నిదర్శనమంటూ మండిపడుతున్నాయి. దీనికి బాధ్యులైన వారిని శిక్షించకపోతే, మరికొన్ని దేవాలయాల్లో ఇలాంటి ధిక్కార పర్వమే కొనసాగే ప్రమాదం లేకపోలేదని హెచ్చరిస్తున్నాయి. ఇది హిందూ ఆలయాలంటే పాలకుల లెక్కలేని తనానికి నిదర్శనమన్న కామెంట్లతో మండిపడుతున్నారు.

కాగా ఏపీలోని అన్ని దేవాలయాల్లో పనిచేసే ప్రతి ఒక్క ఉద్యోగి.. తాను హిందువునేనంటూ డిక్లరేషన్ ఇవ్వాలన్న మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం గత ఆదేశాలు, బుట్టదాఖలవడంపై, హిందూ సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటివరకూ ఆలయాల్లో పనిచేసే ఉద్యోగుల నుంచి, దేవదాయశాఖ ఎందుకు సెల్ఫ్ డిక్లరేషన్లు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు.

'ప్రతి ఒక్క ఉద్యోగి తాను హిందువునేనంటూ సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని, ఎల్వీ సుబ్రమణ్యం సీఎస్‌గా ఉండగా ఇచ్చిన ఆదేశాలు దేవదాయశాఖ కమిషనర్లు ఇప్పటిదాకా ఎందుకు అమలుచేయలేదు? అసలు దేవాలయ ఈవోలలో ఎంతమంది మతం మారిన వారున్నారో ఎందుకు లెక్క తీయరు? ప్రభుత్వం ఆలయ ఉద్యోగులకు ఎందుకు భయపడుతోంది" అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం కురుస్తోంది. తిరుపతి, శ్రీశైలం, సింహాచలం వంటి పెద్ద దేవాలయాల్లో ఇప్పటికీ, వందలాది మంది మతం మారిన ఉద్యోగులు పనిచేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

### బీజేపీ ఎక్కడంటూ ప్రశ్నలు..

శ్రీశైలంలో చికెన్ బిర్యానీ తింటున్న ముస్లిం మహిళల వీడియో వెలుగుచూసిన నేపథ్యంలో.. నెటిజన్లు-హిందూ సంస్థలు బీజేపీపై విరుచుకుపడుతూ, ప్రశ్నలవర్షం కురిపిస్తున్నాయి. ఈ సందర్భంగా జగన్ జమానాలో జరిగిన అంతర్వేది రథం దహన కేసును గుర్తు చేస్తున్నాయి. దానిపై సీబీఐ కేసు ఏమైంది? ఇప్పుడు రెండుచోట్లా మీప్రభుత్వమే ఉంది కదా? మరి సీబీఐ ఎప్పుడొస్తుంది? జగన్ హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులపై, ఇప్పుడయినా చర్యలు తీసుకునే ధైర్యం లేదా? అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోయారా? శ్రీశైల శిఖర దర్శన సమీపంలోని విగ్రహం వద్దనే ముస్లిం మహిళలు, చికెన్ బిర్యానీ తింటున్న వీడియోలు మీరు కూడా దర్శించారుకదా? దీనికేమంటారు? అంటూ హిందూ నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

## 'రామచంద్రుడి'కే కమల కిరీటం?

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్‌రావు?
- ఆరెస్సెస్ ఓటు ఆయనకే
- పార్టీకి సంఘవాసనలు కోసమేనా?
- మళ్లీ సంఘ మూలాలకు బీజేపీ
- అధ్యక్ష రేసులో ఈటల రాజేందర్, అర్వింద్, రఘునందన్
- సంఘ్ మూలాలు ఉన్న వారివైపే ఆరెస్సెస్ చూపు
- ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి నో చాన్స్?
- అయినా ఈటల ఆశలు సజీవం
- బీసీ కార్డుతో ఢిల్లీలో జోరుగా యత్నాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)



తెలంగాణ బీజేపీ దళపతిగా ప్రముఖ న్యాయవాది, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు ఖరారయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి తెలంగాణలో పార్టీకి ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారు. పైగా ఆయన జమ్ము రాష్ట్ర ఇన్చార్జిమంత్రిగా వ్యవహరిస్తుండటంతో, రాష్ట్ర పార్టీపై ఎక్కువ దృష్టి సారించలేకపోతున్నారు. త్వరలో అక్కడ ఎన్నికలు జరుగుతుండటంతో, ఇక జమ్ములోనే పూర్తిస్థాయి దృష్టి సారించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కొత్త అధ్యక్షుడిని నియమించేందుకు జాతీయ పార్టీ నాయకత్వం కసరత్తు ప్రారంభించింది.

అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా ఆశించినన్ని స్థానాలు గెలవకపోవడంపై, బీజేపీ మార్గదర్శి ఆరెస్సెస్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. బీజేపీ ఫక్తు రాజకీయపార్టీగా రూపాంతరం చెందుతున్న క్రమంలో.. సంఘ సిద్ధాంతాలకు ప్రాధాన్యం తగ్గిపోయిందని, వ్యక్తుల ప్రాబల్యం పెరిగి-సంఘ నిర్మాణం బలహీనమవుతుందని భావించిన సంఘ్ నాయకత్వం.. ఇకపై పార్టీని మళ్లీ మూలాలకు తీసుకువెళ్లాలని నిర్ణయించింది. వ్యక్తుల ప్రధాన్యం తగ్గించి-ఆర్గనైజేషన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించిందట. ఆమేరకు ఇటీవల చత్తీస్‌గఢ్‌లో జరిగిన కీలక సమావేశంలో ఆ మేరకు తీర్మానించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

అందులో భాగంగా ఇకపై రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను సంఘ్ మూలాలు ఉన్న వారినే నియమించాలని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారిని, జిల్లా పార్టీ అధ్యక్షులకే పరిమితం చేయాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. అయితే పార్టీలహీనంగా ఉండే ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు, అనివార్యంగా ఈ సూత్రం మినహాయింపు ఇచ్చినప్పటికీ, మిగిలిన రాష్ట్రాలకు మాత్రం సంఘమూలాలు ఉన్న వారికే రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

ఎందుకంటే ఏపీలో సంఘ్ మూలాలున్న నేతలు కొందరు ఉన్నప్పటికీ, వారికి పెద్దగా బలం లేదు. ఎవరూ రాష్ట్ర అధ్యక్ష స్థాయి ఉన్న నేతలు కాదు. కాబట్టి పార్టీ విస్తరించాలంటే, అనివార్యంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పగ్గాలివ్వక తప్పని పరిస్థితి. మొదటినుంచీ బీజేపీలో ఉన్న సోమువీర్రాజుకు అధ్యక్ష పదవి ఇచ్చినప్పటికీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక జడ్పీటీసీని కూడా పార్టీ గెలవలేకపోయింది. దానితో ఆ ప్రయోగం విఫలమయినట్లు తేలిపోయింది.

ఆ ప్రకారంగా.. తెలంగాణలో కూడా అదే సూత్రం ప్రకారం, సంఘ మూలాలున్న నేతకే రాష్ట్ర అధ్యక్ష బాధ్యత కట్టబెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ లెక్కన ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ఉన్న ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు ఎవరూ స్వతహాగా బీజేపీకి చెందిన వారు కాదు. వీరెవరికీ సంఘ మూలాలు లేవు. సంఘ్‌తో ఎలాంటి అనుబంధం లేదు. రాజకీయంగా మాత్రమే వీరికి బీజేపీలో గుర్తింపు లభించింది.

ఈ క్రమంలో సీనియర్ నేత, సంఘ్ మూలాలు ఉన్న రామచందర్‌రావుకే , అధ్యక్ష పదవికి ఎక్కువ అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆయన ఏబీవీపీ నుంచి చురుకుగా పనిచేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యార్థి ఉద్యమాల్లో క్రియాశీల పాత్ర పోషించిన రామచందర్‌రావు, అనేకసార్లు పోలీసులతో ఘర్షణ పడి తీవ్రగాయాలపాలైన సందర్భాలున్నాయి. ఆతర్వాత బీజేపీలో కీలకనేతగా ఎదిగారు. ఎన్డీయే-1లో ఆయన రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా ప్రముఖపాత్ర పోషించారు. ఉమ్మడి రాష్ట్రంలో సంచలన కేసులను వాదించిన రామచందర్‌రావు, విభజిత తెలంగాణ రాష్ట్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు.

తాజాగా అధ్యక్ష ఎంపిక కసరత్తు నేపథ్యంలో ఆరెస్సెస్ పెద్దలు, రామచందర్‌రావు వైపే మొగ్గుచూపుత్నునట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సంఘ సిద్ధాంతాలు తెలిసిన రామచందర్ రావుకు, వ్యూహకర్త- వివాదరహితుడన్న పేరు ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. బీజేపీ అధ్యక్ష పదవి ఆయనకే దక్కవచ్చంటున్నారు.

అయితే మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ కూడా, అధ్యక్ష పదవి కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. మిగిలిన ఇద్దరు ఎంపీలు మధ్యలో ఆశలు వదులుకున్నప్పటికీ, ఈటల మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీసీ కార్డు ఆయనకు అక్కరకువస్తుందని, తెలంగాణలో అతిపెద్ద బీసీ సామాజికవర్గమైన ముదిరాజ్ వర్గానికి చెందిన ఈటలకు అధ్యక్ష పదవి ఇస్తే, ఆ సామాజికవర్గం గంపగుత్తగా బీజేపీ వైపు మొగ్గుచూపుతారన్న వాదన వినిపిస్తోంది.

ఈ విషయంలో అంతిమనిర్ణయం ఆరెస్సెస్‌దే కాబట్టి, ఈటల ఆశలు నెరవేరతాయో లేదో చూడాలి. కాగా తెలంగాణ అధ్యక్ష పదవిని ఇప్పుడే భర్తీ చేస్తారా? లేక డిసెంబర్ వరకూ వేచిచూస్తారా అన్నదానిపై స్పష్టత కనిపించడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



## హెూం మంత్రి వంగలపూడి అనిత ఇంట్లో వరలక్ష్మీ వ్రతం

రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం స్వగృహంలో వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనితతో పాటు కుటుంబ సభ్యులు ఈ పూజల్లో పాల్గొన్నారు.వేదపండితులు పూజా క్రతవులు జరిపించారు. ఈ పూజా కార్యక్రమానికి హెూంమంత్రి పలువురు మహిళలను ఆహ్వానించారు.



విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించారు. మూడేళ్ల పాటు బొత్స ఎమ్మెల్సీగా కొనసాగనున్నారు.





# ఏపీ అభివృద్ధికి ఓ 'టాస్క్ ఫోర్స్'

- సోల్ మీడియాలో సీఎం చంద్రబాబు వెల్లడి

**అమరావతి, మహానాడు:**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ టాటా సన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం అయ్యారు. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 'అమరావతిలో ఇవాళ నా పాత స్నేహితుడు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సమావేశం గొప్పగా జరిగింది. ఆర్థికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047ని దృష్టిలో ఉంచుకుని మేధావులు, పారిశ్రామిక దిగ్గజాలు సభ్యులుగా ఏపీ ప్రభుత్వం ఓ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తోంది. ఈ టాస్క్ ఫోర్స్‌కు నటరాజన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్‌గా వ్యవహరిస్తారని సంతోషంగా ప్రకటిస్తున్నాను.

అంతేకాదు, అమరావతిలో సీఐఐ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటీటివ్ నెస్ (జీఎల్‌సీ)లో భాగస్వామిగా ఉండేందుకు టాటా గ్రూప్ అంగీకరించింది. ఇక, విశాఖలో టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు గల అవశాలపై కూడా నేటి సమావేశంలో చర్చించాం. ఏపీని ఇతర ప్రాంతాలతో మరింతగా అనుసంధానించేలా ఎయిరిండియా, విస్తారా విమానయాన సేవల విస్తరణ పైనా... వివిధ రంగాల్లో భాగస్వామ్యంపైనా చర్చించాం" అని చంద్రబాబు వివరించారు. కాగా, ఈ సమావేశంలో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.

# కేసీఆర్ గతంలో నిధులు కాంట్రాక్టర్లకే ఇచ్చాడు

- నా ప్రాధాన్యత ప్రకారం రుణమాఫీ చేసినా
- ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి, ఢిల్లీలో మీడియా అడ్వైజర్ కేసీఆర్ ఎవరికి ఇచ్చాడు? పీసీసీ నా చేతిలో లేదు
- నా సోదరులకు ప్రభుత్వంలో ఎలాంటి పదవులు లేవు. ఎవరు ప్రోటోకాల్ వాడడం లేదు
- నాకు ఏడుగురు సోదరులు.. నేను సీఎం అయ్యా అని ఇంట్లో కూర్చుంటారా?
- చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



**ఢిల్లీ,మహానాడు:**

ఒక్క పథకం ఆగలేదు. ప్రతినెలా 1 వ తేదిన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నా. గతంలో నిధులు కేసీఆర్ కాంట్రాక్టర్లకే ఇచ్చాడు. నా ప్రాధాన్యత ప్రకారం రుణమాఫీ చేసినా. సింఘ్వి రాక ను స్వాగతిస్తున్నా. ఢిల్లీ వాళ్లకు రాజ్యసభ ఎలా ఇస్తారని బిఅరెస్ వాళ్ళ విమర్శలు పట్టించుకోవడం లేదు. బిఅరెస్ వాళ్ళు కంటి నొప్పి, పంటి నొప్పికి కూడా ఢిల్లీకే వస్తారు క దా? ఆ మాత్రం వైద్యం చేసేటోళ్లు తెలంగాణ లో లేరా? ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి, ఢిల్లీలో మీడియా అడ్వైజర్ కేసీఆర్ ఎవరికి ఇచ్చాడు ? పీసీసీ నా చేతిలో లేదు, అధిష్టానం నిర్ణయం ప్రకారమే. నా అభిప్రాయం ఎప్పుడో అధిష్టానంకి చెప్పా. వి.హనుమంత రావు కాంగ్రెస్ సీనియర్ నేత. హనుమంతరావు ను మించిన కాంగ్రెస్ విధేయుడు లేడు.

నా సోదరులకు ప్రభుత్వంలో ఎలాంటి పదవులు లేవు. ఎవరు ప్రోటోకాల్ వాడడం లేదు. వాళ్ళ సొంత డబ్బులతో విదేశాలకు వెళ్తే ఎవరికి ఇబ్బంది? అమెరికాలో నా కుటుంబ సభ్యులు ఎన్నో ఏళ్లుగా ఉంటున్నారు. ప్రభుత్వంలో ఎటువంటి బాధ్యతలు నా సోదరులకు ఇవ్వలేదు. నాకు ఏడుగురు సోదరులు. నేను సీఎం అయ్యా అని ఇంట్లో కూర్చుంటారా? వారు వ్యక్తిగతంగా విదేశీ పర్యటనకు వెళ్లినా రాజకీయం చేస్తున్నారు.

# అగ్రి గోల్డ్ భూములను స్వాహా చేసిన వారెందరో..

- వారందరినీ ఈ ప్రభుత్వం పట్టుకుంటుందని ఆశిస్తున్నా
- జోగి రమేష్ ఒక్కడే కాదు... సొంతానికి అగ్రిగోల్డ్ భూములు కాజేసిన వారి జాబితా పెద్దదే
- గతంలో సిఐడి లో ఉన్నతాధికారిగా పని చేసిన ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి, షాద్ నగర్ ప్రాంతంలో భూములు కొనుగోలు చేసిన వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు సాక్షాధారాలున్నాయి
- పోలీసుల సహకారంతోనే గంజాయి సరఫరా
- ఉండి ప్రాంతంలో గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేక ప్రైవేటు టీముల ఏర్పాటు
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు



**ఉండి,మహానాడు:**

సొంతానికి అగ్రిగోల్డ్ భూములను స్వాహా చేసిన వారి జాబితా పెద్దదిగానే ఉంటుందని ఉండి శాసనసభ్యులు రఘు రామ కృష్ణంరాజు తెలిపారు. అగ్రిగోల్డ్ భూములను కాజేసిన రాజకీయ నాయకులతో సహా అధికారులందరినీ ఒకరి తరువాత మరొకరిని ఈ ప్రభుత్వం అదుపులోకి తీసుకొని శిక్షిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. అగ్రి గోల్డ్ భూములను స్వాహా చేసిన వారిలో మాజీ మంత్రి జోగి రమేష్ ఒక్కడే కాదని, ఎంతోమంది రాజకీయ నాయకులు, అధికారులు ఉన్నారన్నారు.

గత ప్రభుత్వ హయాంలో సిఐడి విభాగంలో ఉన్నతాధికారిగా పనిచేసిన ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి, షాద్ నగర్ ప్రాంతంలో అగ్రిగోల్డ్ భూములను కొనుగోలు చేసిన వ్యక్తితో, సేల్ డీడ్ క్యాన్సల్ చేయిస్తానని బెదిరించి, అతడి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను దండుకున్నట్లుగా సాక్ష్యధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

శుక్రవారం నాడు ఉండి నియోజకవర్గ కేంద్రంలో రఘు రామకృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ భూముల అమ్మకాలలో చోటు చేసుకున్న అక్రమాలను బయటకు రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ గతంలో, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి నోటికొచ్చినట్లు వాగారని విమర్శించారు. నా గురించి అసెంబ్లీలోనే వరస్ట్‌గా మాట్లాడితే, అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముసిముసిగా నవ్వుకున్నారు. నన్ను లుచ్చా అన్నందుకు అచ్చా అని మంత్రి పదవి ఇచ్చారు.

మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని జోగి రమేష్, ఆయన తనయుడు అగ్రిగోల్డ్ భూములను కాజేశారు. జోగి రమేష్ భార్య ఏడుస్తుంటే బాధనిపించిందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఊర్లో వాళ్లంతా వారిని వెధవలు అని తిట్టిపోసిన ప్రతి భార్యకు.. తన భర్త, కుమారుడు మంచివారిగానే కనిపిస్తారని, అది తల్లి మనసు గొప్పతనం అని పేర్కొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పేరిట అవినీతి నిజమే

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పేరిట అవినీతి జరిగిన మాట నిజమేనని రఘురామ కృష్ణంరాజు తెలిపారు . ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కొనుగోలు చేసిన బ్యాట్లను ముట్టుకుంటేనే విరిగిపోయాయని గుర్తు చేశారు. బ్యాట్ తో బంతిని కొడితే విరిగిపోవడం మాట దేవుడెరుగు... పట్టుకుంటేనే విరిగిపోవడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని అప్పట్లోనే నేను రచ్చబండ కార్యక్రమంలో ద్వారా చెప్పానని రఘురామకృష్ణం రాజు గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రజలందరి చేత ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆటలను ఆడించినట్లుగా దొంగలెక్కలను చూపించారన్నారు. ఉండి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో ఎక్కడా కూడా క్రీడా ప్రాంగణాలు లేవని, మరి ఎక్కడ ఆడించారని ప్రశ్నించారు. క్రీడా మైదానాలన్నీ పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉంటే, ఇప్పుడు వాటిని తొలగించి క్రీడా ప్రాంగణాలుగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో 100 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని మాజీ మంత్రి రోజా, కృష్ణ దాస్ లపై క్రీడా సంఘాల ప్రతినిధులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయాన్ని విలేకరులు రఘురామ కృష్ణంరాజు దృష్టికి తీసుకువచ్చారు. దానితో ఆడుదాం ఆంధ్ర బడ్జెట్ 100 నుంచి 150 కోట్ల రూపాయలుగా పేర్కొన్నారని, అందులో పెద్ద మొత్తంలో అవినీతి జరిగిన మాట వాస్తవమేనన్నారు. ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం అంతా ఓ గోల్మాల్ అని పేర్కొన్న ఆయన, ఇందులో ఎవరి పాత్ర ఏమిటి అన్నది తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

పసి పిల్లలపై కూడా గంజాయి మత్తులోనే హత్య, హత్యాచారాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కొంత పోలీసుల సహకారంతోనే గంజాయి సరఫరా జరుగుతోందన్నది నా నిశ్చితాభిప్రాయమని తెలిపారు. స్కూళ్ల వద్ద బడ్డీ కొట్టులు ఏర్పాటుచేసి, ఆ బడ్డి కొట్టు ల ద్వారా గంజాయి సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు.


3

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 17, ఆగస్టు 2024


# నువ్వేం చేస్తున్నావో అన్నీ మా దగ్గర చిట్టా ఉంది


- నువ్వేం శుద్ధపూస అనుకోకు.. డ్రామాలు ఆపితే మంచిది
- రుణమాఫీ..బక్వాస్, బోగస్
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ఊహాజనితం
- నిజం కాదు.. ఇది కాంగ్రెస్ విషప్రచారం
- బీజేపీలో అలాంటి చర్చ ప్రస్తావన లేదు
- హైడ్రా పేరుతో జరుగుతున్న హైడ్రామా ఆపాలి
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**హైదరాబాద్,**

రుణమాఫీ పూర్తిగా జరిగిందని ప్రభుత్వం ప్రకటించడం బక్వాస్, బోగస్. బుకాయిస్తున్నారు. ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. పూర్తిగా కాలేదని దమ్ముంటే ఒప్పుకోవాలి. బ్యాంకర్ల లెక్కల ప్రకారం 72 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయాల్సిఉండగా.. ఎన్నికల ముందు రేవంత్ 63 వేల కోట్లు అని హామీఇచ్చారు. విధివిధానాల పేరుతో 34 వేల కోట్లకు కుదించారు. ఇప్పుడు 22 లక్షల మంది రైతులకు 17 వేల కోట్ల రుణమాఫీ చేసి పూర్తి చేశామని చెప్పుకుంటున్నారు. ఒక్క ఘట్కేసర్ సొసైటీ లోనే 1200 మంది రైతులకు 9 కోట్ల రుణాలలో ఒక్క రూపాయి కూడా మాఫీ కాలేదు. కానీ వందలకోట్లు ప్రజాధనంతో కేసీఆర్ లెక్కనే ప్రచారాలు చేసుకుంటున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.

హైడ్రా పేరుతో జరుగుతున్న హైడ్రామా ఆపాలి. ఎఫ్.టి.ఎల్ లో ఉన్న పట్టా భూముల్లో నిర్మాణాలు కూల్చొద్దు. నీళ్ళు రాకుండా ఏర్పాటు చేయాలి. చిత్తశుద్ధి ఉంటే నిర్మాణాలు జరగకుండా చూడాలి. అక్రమకట్టడాల పట్ల స్ట్రిక్ట్‌గా ఉన్న అని చెప్పుకుంటున్నారు. నువ్వేం చేస్తున్నావో అన్నీ మా దగ్గర చిట్టా ఉంది. పిల్లి కళ్ళు మూసుకొని పాలుతాగినట్టు చేస్తున్నారు. నువ్వేం శుద్ధపూస అనుకోకు. డ్రామాలు ఆపితే మంచిది.





# తైవాన్‌లో భారీ భూకంపం

- భయంతో ఇళ్లలో నుంచి పరుగులు తీసిన ప్రజలు

తైవాన్‌ను భారీ భూకంపం వణికించింది. తైవాన్‌లోని తూర్పు నగరమైన హువాలియన్ కు 34 కిలో మీటర్లు (21.13 మైళ్లు) దూరంలో భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున 6.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. భూకంపం దాటికి రాజధాని తైపీలో భవనాలు కంపించాయి. భూకంపం 9.7 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.భూకంపం కారణంగా భవనాలు ఊగడంతో ప్రజలు ఇళ్లలో నుంచి పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# క్షమాపణ చెప్పి కేటీఆర్ ముక్కు నేలకు రాయాలి

- ట్విట్టర్, ప్రెస్ మీట్‌లో మహిళలకు క్షమాపణ చెప్పినంత మాత్రాన ప్రాయశ్చిత్తం కాదు
- తెలంగాణ మహిళా సమాజం ముందుకు వచ్చి బహిరంగంగా క్షమాపణ చెప్పి తీరాల్సిందే
- బ్రేక్ డ్యాన్సులకు అలవాటుపడిన వారే ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తారని ఆగ్రహం
- రైతాంగంపై బిఆర్ఎస్ నాయకులది కపట ప్రేమ
- కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా స్వయంకృషితో ఎదిగిన గొప్ప నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి
- బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోవచ్చంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా స్పందించిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్,మహానాడు:**

తెలంగాణ మహిళలను నోటికొచ్చినట్లు దుర్భాషలాడి యథాలాపంగా చేసిన వ్యాఖ్యలంటూ విచారం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసి, ప్రెస్‌మీట్‌లో విచారం వ్యక్తం చేసినంత మాత్రాన, తెలంగాణ మహిళా సమాజం ఆ వ్యాఖ్యలను మరిచిపోదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ఉద్దేశించి నిన్న పార్టీ మీటింగ్ లో తెలంగాణ మహిళలను బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకొమ్మని బిఆర్ఎస్ నాయకుడు చేసిన వ్యాఖ్యల పై మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యల పై తెలంగాణ వ్యాప్తంగా మహిళలు బాధతో పాటు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు.

పార్టీనేతల ముందు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలకు బహిరంగంగానే మీడియాముఖంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని మంత్రి సురేఖ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నిరంకుశ విధానాలతో విసిగి వేసారిన ప్రజలు అధికారాన్ని దూరం చేసిన బిఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని అన్నారు.

మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తెచ్చిన ఉచిత ప్రయాణ పథకం పట్ల బిఆర్ఎస్ నాయకులు చిన్నచూపు చూస్తున్నారని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని మహిళలు వైద్యారోగ్య సదుపాయలు, ఇతర అవసరాల కోసం వాడుకుంటూ ఎంతో నిబ్బరంగా ఉంటున్నారని అన్నారు. క్లబ్బుల్లో, పబ్బుల్లో బ్రేక్ డ్యాన్సులు చేసిన చరిత్ర నీకుండవచ్చు గానీ, మహిళా సమాజాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి సురేఖ హెచ్చరించారు.



రైతుల పై బిఆర్ఎస్ ఒలకబోస్తున్న ప్రేమ దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి సురేఖ విమర్శించారు. పదేళ్ళ పాలనలో మీరు రైతాంగానికి చేసింది ఏమీ లేదని మంత్రి అన్నారు. రుణమాఫీ, పంట నష్ట పరిహారాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ అమలు చేసి చూపించిందని మంత్రి స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీలో మహిళలను అవమానించారని బిఆర్ఎస్ చేసిన కుట్ర వికటించిందని మంత్రి సురేఖ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అహరహం శ్రమించి, బిఆర్ఎస్ కుట్రలను ఛేదించి కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగాడని అన్నారు. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని అన్నారు.

సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నేతృత్వంలో రాష్ట్రమంతా తిరిగి కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు తీసుకొచ్చి, ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి ఏమాత్రం లేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 17, ఆగస్టు 2024



## 10 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో 10 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది.
- సత్య ఏసుబాబు డీజీపీ ఆఫీస్‌కు బదిలీ

**బదిలీ అయిన ఐపిఎస్ అధికారులు వీరే..**

- గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా సుమిత్ సునీల్
- అనంతపురం ఎస్పీగా జగదీష్
- విశాఖపట్నం ఏపీఎస్పీ కమాండెంట్‌గా మురళీకృష్ణ
- విజయవాడ డీసీపీగా మహేశ్వర్ రాజు
- గుంతకల్ రైల్వే ఎస్పీగా రాహుల్ మీనా
- ఇంటలిజెన్స్ ఎస్పీగా నచికేత్ విశ్వనాథ్



- చింతూరు ఏఎస్పీగా పంకజ్‌కుమార్ మీనా
- పార్వతీపురం ఎస్‌డీపీవోగా సురాన్ అంకిత్




## బాబాయ్ పవన్ కోసం పిఠాపురంలో అబ్బాయ్ అపోలో ఆసుపత్రి

- పవన్ కల్యాణ్‌కు రామ్ చరణ్ గిఫ్ట్
- పిఠాపురాన్ని ఎవరూ ఊహించని విధంగా అభివృద్ధి చేస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పిన రాంచరణ్ ,వరుణ్ తేజ్
- ఆసుపత్రి నిర్మాణం కోసం ఇప్పటికే అక్కడ 10 ఎకరాలు కొనుగోలు
- పిఠాపురం ప్రజలకు చేరువకానున్న అత్యంత అధునాతన వైద్య సేవలు

(రమణ)

పిఠాపురం: జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు టాలీవుడ్ ప్రముఖ నటుడు రామ్‌చరణ్ అద్భుతమైన గిఫ్ట్ ఇవ్వబోతున్నట్టు తెలిసింది. పవన్‌ను గెలిపించిన పిఠాపురంలో మల్టీ స్పెషాలిటీ హంగులతో అపోలో ఆసుపత్రిని నిర్మించ బోతున్నట్టు సమాచారం. చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ జనరల్ మేనేజర్ రవణం స్వామినాయుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని బయటపెట్టారు. పవన్ కల్యాణ్‌కు రామ్‌చరణ్ ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే పిఠాపురంలో అపోలో ఆసుపత్రి నిర్మించబోతున్నట్టు ఆయన వెల్లడించారు. ఇందుకోసం రామ్‌చరణ్, ఉపాసన దంపతులు అక్కడ పది ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేసినట్టు చెప్పారు. ఆయన ఆ విషయం చెప్పగానే అది కాస్తా సోషల్ మీడియాకెక్కి వైరల్ అయింది.

ఈ విషయానికి సంబంధించి మరిన్ని వివరాలు అందాల్సి ఉంది. అయితే, పిఠాపురానికి అపోలో ఆసుపత్రి రాబోతోందని తెలియగానే పవన్ అభిమానులు తమ ఆనందాన్ని సోషల్ మీడియా లో పంచుకుంటున్నారు. ఎన్నికల సమయంలో పవన్ కోసం ప్రచారం చేసిన వరుణ్ తేజ్ కూడా పిఠాపురం నియోజకవర్గాన్ని ఎవరూ ఉహించనంతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇప్పుడు అందుకు అపోలో ఆసుపత్రి నిర్మాణంతో బీజం పడబోతోంది పిఠాపురంలో అపోలోఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఆ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంది..




# అన్న క్యాంటీన్‌లతో ఆకలికి ఫుల్‌స్టాప్

- కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోపే హామీని నిలబెట్టుకుంది
- పేదవారిని ఎగతాళి చేసేలా వైకాపా ఎమ్మెల్యే మాట్లాడటం బాధాకరం
- మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం
- నులకపేట, మంగళగిరి పాతబస్టాండ్ వద్ద అన్న క్యాంటీన్లను ప్రారంభించి,
- సామాన్యులతో కలిసి మంత్రి లోకేష్ అల్పాహారం

మంగళగిరి, మహానాడు: అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో ఆకలికి ఫుల్‌స్టాప్ పెట్టింది తెలుగుదేశం, జనసేన, బీజేపీ ప్రభుత్వం అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని నులకపేట, మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్లను శుక్రవారం ఆయన కూటమి నేతలతో కలిసి ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్లు ప్రారంభించారు. ప్రజలకు స్వయంగా ఉదయం అల్పాహారం వడ్డించిన మంత్రి నారా లోకేష్.. అన్న క్యాంటీన్ వెబ్ సైట్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టోకెన్ జారీ ప్రక్రియ, విరాళాల కోసం రూపొందించిన annacanteenstrust.ap.gov.in వెబ్ సైట్‌ను పరిశీలించారు.

### వంద రోజుల్లోపే క్యాంటీన్ల హామీ నిలబెట్టుకున్నాం

గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. 2024 ఎన్నికల సమయంలో బాబు సూపర్-6 హామీలతో పాటు అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వంద రోజల్లోగానే అన్న క్యాంటీన్ల ఏర్పాటు హామీని నిలబెట్టుకున్నాం. 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. మిగతా వాటిని కూడా యుద్ధప్రాతిపదికన ప్రారంభిస్తాం. జగన్ రెడ్డి పాలనలో ఒకే ఒక్క సంతకంతో అన్న క్యాంటీన్లను మూసేశారు. దీనిపై కౌన్సిల్ లో నేను నిలదీయగా.. అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఆనాటి మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. కానీ దాని ఊసే లేదు. ప్రశ్నిస్తే ఖర్చు ఎక్కువ అవుతుందని చెప్పారు.

### ప్రతిపక్షంలో ఉండగా మంగళగిరిలో 4 అన్న క్యాంటీన్ల నిర్వహణ

ప్రతిపక్షంలో ఉండగా మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం నారా లోకేష్ నాలుగు అన్న క్యాంటీన్లను నిర్వహించారు. మంగళగిరి పట్టణం, తాడేపల్లిలోని నులకపేట, దుగ్గిరాలలోని రైలుపేట, రేవేంద్రపాడులో సొంత నిధులతో అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశారు. రూ.2కే మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించారు. వందలాది మంది పేద ప్రజల ఆకలి తీర్చారు. దీంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల కోసం 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సొంత నిధులతో తోపుడు బండ్లు, ప్రజల దాహార్తి తీర్చేందుకు జలధార వాటర్ ట్యాంకర్లు, వైద్యసేవలకు ఆరోగ్య రథాలు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు, చేనేతలకు మగ్గాలు, స్వర్ణకారులకు పనిముట్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు, పాద చారులు సేదదీరేందుకు సిమెంటు బల్లలు అందజేశారు.

### సామాన్యులతో కలిసి మంత్రి అల్పాహారం

మంగళగిరి పాతబస్టాండ్ వద్ద ప్రారంభించిన అన్న క్యాంటీన్ లో సామాన్యులతో కలిసి మంత్రి నారా లోకేష్ అల్పాహారం భుజించారు. ఈ సందర్భంగా తనతో పాటు అల్పాహారం చేస్తున్న అజయ్ నగర్ కు చెందిన భవన నిర్మాణ కార్మికుడు జోసఫ్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎంత కూలీ వస్తుందని, గతంలో రాజధాని పనులు ఉన్నప్పుడు ఎలా ఉండేదని ఆరా తీశారు. ప్రస్తుతం తనకు రోజుకు రూ.700 కూలీ వస్తుందని, భార్యా పిల్లలు ఉన్నారని జోసఫ్ తెలిపాడు. మరో నెలరోజుల్లో అమరావతి పనులు ప్రారంభమవుతాయని, అప్పుడు ఖాళీ ఉండదని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

### జగన్ రెడ్డి వృథా ఖర్చుతో పేదలకు మూడు పుటలా అన్నం లభించేది

జగన్ రెడ్డి మన పాస్ పుస్తకాలపైన, సర్వేరాళ్లపైన తన ఫోటోలు ముద్రించేందుకు రూ.700 కోట్లు ఖర్చు చేశారు. విశాఖ రుషికొండపై రూ.500 కోట్ల ఖర్చుతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించారు. సొంత పత్రిక సాక్షికి 50శాతం ఐ అండ్ పీఆర్ బడ్జెట్ రూ.400 కోట్లతో ప్రకటనలు ఇప్పించారు. 203 అన్న క్యాంటీన్ల నిర్వహణకు ఏడాదికి సుమారు రూ.200 కోట్లు ఖర్చువుతోంది. రుషికొండ ప్యాలెస్‌కు పెట్టిన డబ్బులతో నిరు పేద కుటుంబాలకు రెండున్నర సంవత్సరాలు మూడు పూటలా భోజనం లభించేది. సాక్షికి ఇచ్చిన డబ్బులు ద్వారా రెండేళ్లు, సర్వే రాళ్ల ఖర్చు, పాస్ పుస్తకాల బదులు మూడేళ్లు అన్న క్యాంటీన్లు నడిపించవచ్చు. అన్న ఎన్టీఆర్ పేద ప్రజలే తమ దేవుళ్లని నినదించారు. నాడు, నేడు ఎప్పుడూ టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు నిరుపేద కుటుంబాల గురించే ఆలోచిస్తాయి. అందులో భాగంగానే మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం.

### వైకాపా ఎమ్మెల్యే పేదవారిని ఎగతాళి చేసేలా మాట్లాడటం బాధాకరం

అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై వైకాపా ఎమ్మెల్యే పేదవారిని ఎగతాళి చేసేలా మాట్లాడటం బాధాకరం. మీరు చేతగానివాళ్లు. నిరుపేద కుటుంబాలకు మూడు పూటలా భోజనం పెట్టలేని అసమర్థులు. నిరుపేద కుటుంబాలను అవమానించే హక్కు మీకు ఎవరిచ్చారు? దీనిపై ఫేక్ జగన్ ఎక్కడా స్పందించరు, ఖండించలేదు. ఏ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల గురించి ఆలోచిస్తోందో, ఎవరు పెత్తందార్ల గురించి ఆలోచిస్తున్నారో ప్రజలందరూ గమనించాలి.

### మంగళగిరి ప్రజలకు ఇచ్చినప్రతి హామీని నిలబెట్టుకుంటాం

మంగళగిరి ప్రజలను నన్ను భారీ మెజార్టీతో ఆశీర్వదించారు. నాపై బాధ్యత చాలా పెరిగింది. ఎన్నికల ప్రచారంలో నేను మంగళగిరి ప్రజలకు అనేక హామీ ఇచ్చా. పద్ధతి ప్రకారం ఆ హామీలన్నీ నెరవేరుస్తాం. మొదటి మూడేళ్లలోనే ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నా. దశాబ్దాలుగా మంగళగిరి ప్రజలు ప్రభుత్వ, రైల్వే, కొండ, వాగు పోరంబోకు భూముల్లో నివసిస్తున్నారు. వారికి శాశ్వత భూ హక్కులు కల్పించే ప్రక్రియ ప్రారంభించాం. చేనేత సోదరులకు జీఎస్టీ రద్దుపై కేంద్రంతో సంప్రదించాం. అవసరమైతే రాష్ట్రమే జీఎస్టీ చెల్లిస్తుందని హామీ ఇచ్చా. స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్ ఏర్పాటు చేస్తాం. వారి అత్యాధునిక నైపుణ్య శిక్షణ అందిస్తాం. దీనిపై ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేశాం. త్వరలోనే దీనిని ప్రారంభిస్తాం. భూగర్భ డ్రైనేజీ, 24 గంటల మంచినీరు, అండర్ గ్రౌండ్ విద్యుత్ తీగలు ఏర్పాటు వంటి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్తున్నాం. ప్రతి హామీని తూచా తప్పకుండా కూటమి ప్రభుత్వం, వ్యక్తిగతంగా నిలబెట్టుకుంటాం. మంగళగిరిలోని పానకాల లక్ష్మీ నరసింహ దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తాం. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం. త్వరలోనే ప్రణాళికలను ప్రజల ముందు పెడతాం.



### ప్రభుత్వాలు మారినా అన్న క్యాంటీన్లు ఆగకూడదు

తిరుమలలో మొట్టమొదటిసారిగా అన్న ఎన్టీఆర్ అన్నదానం ప్రక్రియను ప్రారంభించారు. దాతలు ఆనాడు రూ.3 కోట్లు అందజేశారు. ఇప్పుడు దాదాపు రూ.1800 కోట్ల ఫిక్స్ డ్ డిపాజిట్లు అన్నదానం ట్రస్ట్ కు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా మూడు పుటలా భక్తులకు అన్నదానం చేస్తున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో శాశ్వతంగా అన్న క్యాంటీన్లు నడవాలనేది మా లక్ష్యం. ఇందుకోసం పారదర్శకంగా ట్రస్ట్ ఏర్పాటు చేస్తాం. దాతలు ముందుకు రావాలని ఇప్పటికే చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. పెనుమత్స శ్రీనివాసరాజు కోటి విరాళంతో పాటు వచ్చే ఐదేళ్లు కోటి రూపాయలు ఇవ్వనున్నారు. నా తల్లి భువనేశ్వరి కూడా కోటి విరాళం ఇచ్చారు. అందరూ ముందుకు రావాలని పిలుపునిస్తున్నా.... పవిత్ర బాధ్యత మనపై ఉంది. ఆకలిలేని ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కలిసికట్టుగా సాధిద్దాం. ప్రభుత్వాలు మారినా అన్న క్యాంటీన్లు ఆగకూడదు.

### ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను బలోపేతం చేస్తాం

ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 50 శాతం అడ్మిషన్లు మాత్రమే ఉన్నాయి. అడ్మిషన్లు పెంచాల్సి బాధ్యత నాపై ఉంది. గత ప్రభుత్వం పాఠశాలలను నిర్లక్ష్యం చేయడంతో 2 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. ఉపా ధ్యాయులు బోధనపైనే దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రైవేటు పాఠశాలలతో పోటీ పడేలా తీర్చిదిద్దుతాం. సెర్చ్ కమిటీ ఏర్పాటుచేసి త్వరలోనే యూనివర్సిటీల్లో శాశ్వత వీసీలను ఏర్పాటుచేస్తాం.

### విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు తీసేసి జగన్ తన పేరు పెట్టుకున్నారు

జగన్ రెడ్డి సైకో పాటు ఫేక్ కూడా. ఒక అబద్ధాన్ని పదిసార్లు చెప్పి నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత రోజుకో అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారు. అంబేద్కర్ స్మృతివనం వద్ద అంబేద్కర్ పేరు కంటే జగన్ రెడ్డి పేరు పెద్దదిగా ఉండటంతో బాధపడిన కొంతమంది దళిత యువకులు జగన్ రెడ్డి పేరు పీకేశారు. తొలగించింది జగన్ రెడ్డి పేరుని. అంతకుమించి ఏమీ చేయలేదు. ఏదో జరిగినట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు పెడితే జగన్ రెడ్డి వచ్చిన తర్వాత తీసేసి తన పేరు పెట్టుకున్నారు. ముందు దీనికి సమాధానం చెప్పాలి.

### ప్రజాసంపదను లూటీ చేస్తే చర్యలు తీసుకోకూడదా?

చట్టాన్ని ఉల్లంఘించి కార్యకర్తలను, ప్రజలను ఇబ్బందిపెట్టిన వారిని వదలిపెట్టనని ఆనాడు నేను స్పష్టంగా చెప్పా. జోగి రమేష్ కుమారుడు అగ్రిగోల్డ్ భూములు కొనుగోలు చేసి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై చర్యలు తీసుకోకూడదా? లిక్కర్, ఇసుక దందాలపైనా చర్యలు తీసుకుంటాం. అడ్డగోలుగా ప్రజాసంపదను లూటీ చేస్తే చర్యలు తీసుకోకూడదా? ఎన్నికల ప్రచారంలో రెడ్ బుక్ ఊరారా చూపించా. ప్రజలు మాకు క్లియర్ మాండేట్ ఇచ్చారు. ప్రజలు కూడా చాలా క్లియర్ గా ఉన్నారు. కక్షసాధింపుల ఆలోచన మాకు లేదు. అధికారులందరినీ తీసేయాలనే ఆలోచన లేదు. బాగా పనిచేసిన వారిని ప్రోత్సహిస్తాం. గత ప్రభుత్వంలో విద్యాశాఖలో కూడా పెద్దఎత్తున కుంభకోణాలు జరిగాయి. స్కూల్ కిట్ల కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయి. దీనిపై కమిటీ వేస్తాం.

### ఘోర ఓటమి తర్వాత కూడా వైకాపాకు బుద్ధి రాలేదు

ఎమ్మెల్సీ ఎన్నికలపై వైకాపా అవాకులు, చవాకులు పేలుతున్నారు. ఎన్డీయే కూటమికి 164 స్థానాల్లో ప్రజలు పట్టం కట్టిన తర్వాత కూడా వైసీపీకి బుద్ధిరాలేదు. ఎవరైనా కూటమిలో చేరాలంటే రాజీనామా చేసిన తర్వాతనే చేర్చుకోవాలని స్పష్టంగా చంద్రబాబునాయుడు చెప్పారు. వైకాపా హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏవిధంగా జరిగాయో మనం చూశాం. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను ఇంట్లో కట్టేసి, హౌస్ అరెస్ట్ లు చేశారు. అడ్డగోలుగా రిగ్గింగ్ చేశారు. మాకు ఎమ్మెల్సీ ముఖ్యం కాదు.. రాజీనామా తర్వాతనే కూటమిలో చేర్చుకుంటాం.

ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కూటమి నేతలతో పాటు అధికారులు, అక్షయపాత్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 17, ఆగస్టు 2024



## అన్నా క్యాంటీన్ అసలు అవసరం గ్రామాల్లోనే..

అన్నా క్యాంటీన్ అసలు సిసలు అవసరం ఇప్పుడు గ్రామాల్లోనే ఉంది. దాదాపుగా ప్రతి కుటుంబం నుంచి యువత ఉపాధి రీత్యా వేరే ప్రాంతాలకు వలస వెళ్ళిన నేపథ్యంలో దాదాపుగా ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో పెద్ద వయసు వారే మిగిలి ఉన్నారు.

గ్రామాల్లో ఒకనాడు పాడి పంటతో ఇంటి నిండా నౌకర్లు జీతగాళ్ళతో కళ కళ లాడిన కుటుంబాలు కూడా నేడు ఒంటరి తనంతో సతమతమవుతూ విలవిల్లాడుతున్నారు. ఎప్పుడయితే వయసు– ఓపిక ఉడిగి వ్యవసాయం నుంచి పక్కకు జరిగారో, ఆటోమేటిక్ గా ఇంటి నిండా నౌకర్లు చాకర్లు కూడా కనుమరుగు అయ్యారు. ఒకనాడు 10 మందికి భోజనాలు పెట్టిన కుటుంబాలు కూడా , నేడు వారికి వండి పెట్టే వారు ఎవరైనా ఉంటే చాలు అనుకునే నిస్సహాయ పరిస్తితి.

గ్రామాల మీద మమకారం..

పిల్లల దగ్గర వుండలేని అశక్తత..

ఒంటరి తనం..

అనారోగ్యంతో సతమతం అవుతున్నారు.

కొందరు భార్య చనిపోయిన వారు..

తీవ్ర అనారోగ్యం, అశక్తతతో వంట కూడా చేసుకోలేని స్థితిలో వున్నవారు ఇప్పుడు గ్రామాల్లో కూడా అందు బాటులో వచ్చిన కర్రీ పాయింట్లు నుంచి కూరలు తెచ్చుకుని అవి ఎలా వున్నా రాజీ పడి బతికేస్తున్నారు.

ఈ సమస్యకు ఎలా అయినా తమకు చేతనైన వరకు ఆయినా పరిష్కారం చూపాలి అని, హైదరాబాద్ కి చెందిన మణికొండ కమ్మ సంఘం వారు గూడూరు సత్యనారాయణ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలలో కమ్యూనిటీ కిచెన్స్ ఏర్పాటు చేయాలి అని తీవ్రంగా శ్రమిస్తున్నారు.

ఇటువంటి చొరవ వలన కుల, ఆర్థిక, సామాజిక బలం వున్న కొన్ని కులాల వారి సమస్య అడ్రెస్ అవుతుంది కానీ.. ఈ సమస్య నేడు కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా పిల్లలను బెటర్ కెరీర్ బెటర్ prospects కోసం వలస బాట పట్టించిన ప్రతి కుటుంబానిది.

కాబట్టి ప్రభుత్వమే అక్షయ పాత్ర ఫౌండేషన్ వంటి వారి సౌజన్యంతో, గ్రామాలలో వున్న ఈ సమస్యను అడ్రస్ చేయ గలిగితే ఈ వృద్ధ తరానికి సరైన న్యాయం చేసినట్టు భావించవచ్చు.

అలాగే వీరికి సక్రమంగా సకాలంలో చేతికి ఇంత భోజనం అందిస్తే చాలు .అంతే తప్ప అన్నా క్యాంటీన్ లో పేదలకు ఇస్తున్నట్టు 5 రూపాయలకు ఇవ్వాల్సిన అవసరం లేదు.. ఎంత ఖర్చు అయితే అంత ఖర్చు చెల్లించి అయినా భోజనం తీసుకుంటారు. గూడూరు సత్యనారాయణ గారు వంటి వారు ప్రయత్నాలు సఫలీకృతం అయితే కొందరికి అయినా ఉపశమనం దక్కుతుంది.

- రాజేష్ అప్పసాని

## తెలంగాణ ఉద్యమ సారథికి నిజమైన గుర్తింపు

- ప్రొఫెసర్ కోదండరాంకు శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ ఉద్యోగులు

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ ఉద్యమ సారథి ప్రొఫెసర్ కోదండరాం నిజమైన గుర్తింపును కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి, కే.రామకృష్ణ, తెలంగాణ తాసిల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్. రాములు, రమేష్ పాక పేర్కొన్నారు. ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీగా కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం ఇవ్వడం పట్ల యావత్ రెవెన్యూ ఉద్యోగుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి, మిగతా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కోదండరాం సార్ కు మంత్రి పదవి కూడా ఇచ్చి గౌరవించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

విశ్వవిద్యాలయం ఆచార్యులుగా, తెలంగాణ ఉద్యమ రథసారథిగా, తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెచప్పుడైన ప్రొఫెసర్ కోదండరాంకు రాష్ట్రంలోని యువకులు, విద్యార్థులు, మహిళలు, ఇతర అన్ని వర్గాల సామాజిక ,ఆర్థిక, స్థితిగతులు తెలిసిన అపర



మేధావిగా ప్రొఫెసర్ కోదండరామని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

- అత్యంత బిజీ షెడ్యూల్లోనూ గుంటూరు వరకు వెళ్లి పరామర్శ
- క్యాన్సర్ చికిత్స పొందుతున్న వ్యక్తిగత గన్ మెన్ తండ్రి వైద్యానికి భరోసా



గుంటూరు,

బిజీ షెడ్యూల్ మధ్య కూడా తన మానవతా దృక్పథాన్ని చాటుకుని మనసున్న మనిషి అనిపించుకున్నారు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లురవీంద్ర. తన వ్యక్తిగత గన్ మెన్ వినోద్ తండ్రి క్యాన్సర్‌తో బాధపడుతూ గుంటూరు ఒమేగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర ఆస్పత్రికి వెళ్లి మరీ పరామర్శించారు. ఏ విధమైన సహకారం కావాలన్నా అందిస్తానని భరోసా ఇచ్చారు.

ఉదయం అన్న క్యాంటీన్ ప్రారంభంలో పాల్గొన్నారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అందరికీ దగ్గరుండి వడ్డించి, వారి ఆకలి తీర్చారు. పలువురు పిల్లలకు ముద్ద కలిపి తినిపించారు. అనంతరం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో పాల్గొన్నారు. అయినప్పటికీ తన సిబ్బంది విషయంలో తాను చూపించే ప్రేమాభిమానాలకు కొలమానంగా ఈ ఘటన నిలిచింది.

సాక్ష్యాత్తు రాష్ట్రానికి మంత్రిగా ఉన్న వ్యక్తి ఒక సామాన్య భద్రతా సిబ్బంది దగ్గరకు వచ్చి భరోసా ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించింది. సదరు భద్రతా సిబ్బంది కూడా మంత్రి వచ్చి పరామర్శించడం, భరోసా కల్పించడం చూసి ఆశ్చర్యంతో మాట రాకుండా పోయిందని వాపోయారు.

## భూముల రికార్డులను సరిచేస్తాం..

### రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా

విజయనగరం, ఆగస్టు 16,మహానాడు:

క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూముల రికార్డుల్లో కొన్ని తేడాలను గుర్తించామని, వాటిని సరిచేయాలని ఆదేశాలు జారీ చేశామని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా చెప్పారు. విజయనగరం జిల్లా పర్యటన సందర్భంగా, ఆయన కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడారు.

భూముల రికార్డులను పరిశీలించడానికి, రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రోజుకో జిల్లా చొప్పున పర్యటిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లాలో భోగాపురం మండలం పోలిపల్లి, బసవపాలెం గ్రామాలను సందర్శించామని, ఎఫ్‌సిఓ, పాత అంగల్, 22 ఏ జాబితాలను పరిశీలించామని చెప్పారు. కొన్ని రికార్డుల్లో, భూముల వర్గీకరణలో గుర్తించిన తేడాలను సరిచేయమని ఆదేశాలను జారీ చేశామని తెలిపారు.

జిల్లాలో సుమారు 5,700 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయడం జరిగిందని, దానిలో 191 ఎకరాలు వరకు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. నిబంధనల ప్రకారం



ఫ్రీహోల్డ్ జరిగిందా లేదా?, రిజిస్ట్రేషన్లు సక్రమంగా జరిగాయా? లేదా అన్నది కూడా పరిశీలించామని తెలిపారు. భూ సమస్యలకు సంబంధించి ప్రజలనుంచి సుమారు 80 వినతులను స్వీకరించామని, వాటన్నిటినీ పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని సిసోడియా తెలిపారు. మీడియా సమావేశంలో కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ పాల్గొన్నారు.

## ద్వారంపూడి అక్రమాలపై చర్యలు చేపట్టాలి

### ఎస్పీకి ఎమ్మెల్యే వనమాడి వినతిపత్రం

కాకినాడ, ఆగస్టు 16,మహానాడు:

కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ఐదేళ్ల కాలంలో కాకినాడ నగరంలో ఎన్నో అక్రమాలు, దౌర్జన్యాలు ఆకృత్యాలకు దిగారని వారిపై ఫిర్యాదు చేసినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్కు వినతిపత్రం అందించారు.

శుక్రవారం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ విక్రమ్ పాటిల్కు వినతి పత్రం అందించి గడచిన ఐదేళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అతని అనుచరులు చేసిన ఆకృత్యాలు దౌర్జన్యాలపై తెలియజేశారు. అనంతరం వనమాడి జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా వనమాడి మాట్లాడుతూ 2020 జనవరిలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి బాలాజీ చెరువు సెంటర్లో జరి గిన ఒక సభలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కళ్యాణ్పై పరుష జాలంతో అనవసర వ్యాఖ్యలు చేశారన్నారు. దీనిపై తాము అప్పుడు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే 2021 అక్టోబర్లో జిల్లా టీడీపీ కార్యాలయంలో సమావేశం జరుగుతుండగా ద్వారంపూడి మనుషులు, రౌడీషీటర్లు, వాళ్ళ అనుచరులు గుంపులుగా వచ్చి తమ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమ్మారెడ్డి పట్టాభితో పాటు పలువురు నాయకులపై దాడి చేసి విధ్వంసం చేయించారన్నారు.

చర్యలు తీసుకోవాలని అప్పుడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అలాగే 2019 నవంబర్లో సంజయ్ నగర్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ప్రభుత్వం ఇచ్చిన మూడు ఇల్లులను ద్వారంపూడి మనుషులు సుమారు పదిమంది వచ్చి జెసిబితో కూల్చి ధ్వంసం చేశారన్నారు. వారిని అరెస్ట్ చేయాలని పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా ఎటువంటి



చర్యలు చేపట్లేదన్నారు.

అలాగే కాకినాడ సినిమా రోడ్ లో ఉన్న సంత చెరువు వద్ద కౌన్సిల్ తీర్మానం చేసి దివంగత నేత ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయగా 2023లో ద్వారంపూడి అతని అనుచరులు జొన్నాడ చినబాబు, సుంకర విద్యాసాగర్, మల్లిపాముల గణపతి, బల్ల సూరిబాబు బొందు దీపక్ వంటి రౌడీషీటర్లు, దుండగులు కలిసి ఎన్టీఆర్ విగ్రహాన్ని కూల్చే ప్రయత్నం చేయగా తమకు తెలిసి అడ్డుపడితే అర్ధరాత్రి దౌర్జన్యంగా వేరే చోటికి మార్చారన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ అవమానం చేసిన ద్వారంపూడి వాళ్ళ అనుచరులపై ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని చెప్పారు. ఈ అక్రమాలకు, దౌర్జన్యాలకు సంబంధించిన ఆధా రాలను, వీడియో క్లిప్పింగ్లను, పత్రికా ప్రతులను, పెన్ డ్రైవ్ ద్వారా జిల్లా ఎస్పీకి అందించినట్లు ఎమ్మెల్యే వనమాడి తెలి పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు ఒమ్మి బాలాజీ, బోళ్ళ కృష్ణమోహన్, తుమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## అటల్ జీ బాటలో బీజేపీ...

- పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ

విజయవాడ, మహానాడు:

అటల్ బిహారి వాజపేయి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యా లయంలో వాజపేయికి పలువురు పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధు కర్ జీ మాట్లాడారు. వాజపేయి జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం.. ఆయన ఒక అజాత శత్రువు.. 1952 నుంచి కాలం చేసే వరకు శత్రువులు లేరు.

పార్టీలకతీతంగా వేరైనా సరే వ్యక్తులకు ఇచ్చే సిద్ధాంతాలు, ఆశయాలు గొప్పవి.. సిద్ధాంతం పరంగా, పార్టీ పరంగా వేరైనా ఒక ప్రధాని ఫోటో ఉండాలి అని చెప్పిన గొప్ప మహోన్నత వ్యక్తి వాజపేయి. అణుబాంబు ప్రయోగం చేసి నప్పుడు ఎవరికీ తలొగ్గకుండా తన సిద్ధాంతానికి కట్టు బడ్డారు. పాకిస్థాన్ మనపై యుద్ధం ప్రకటించినప్పుడు ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు.. దేశం అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలు ఉండాలని గొప్ప సంకల్పంతో ప్రణాళికలు అమలు చేశారు. 33 ఏళ్ళలో రాజకీయాల్లో గెలిచి పార్ల మెంట్ సభల్లో అడుగు పెట్టారు.. బీజేపీకి మొదటి జాతీయ అధ్యక్షుడు వాజపేయి.. బీజేపీని బలోపేతం చేయటంలో ప్రముఖ పాత్ర వహించారు.. పార్టీ కంటే దేశభక్తి ముఖ్యం అనే నినాదంతో ఉన్న గొప్ప వ్యక్తి. ఆ నాడు గొప్ప రహ దారుల ప్రణాళికతోనే నేడు ప్రధానిమోదీ ఆరులైన్ల రహ



దారుల నిర్మాణంతో ముందుకు వెళ్తున్నారు. ఆనాటి వాజ పేయి సిద్ధాంతంతోనే నేడు ప్రధాని మోదీ మౌలిక వసతుల కల్పనతో ముందుకు తీసుకుపోతున్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, పార్టీ రాష్ట్ర మీడియా ఇంచార్జి పాతూరి నాగభూషణం, బీజేపీ అధికార ప్రతినిధులు పూడి తిరుపతి రావు, పెద్దిరెడ్డి రవికిరణ్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, కర్నూలు జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, వారధి కో ఆర్డినేటర్ కిలారు దిలీప్, నూతలపాటి బాలకోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



## తిరుచానూరు పోలీసుల అదుపులో ప్రేమజంట

విజయవాడ, మహానాడు:

విజయవాడకు చెందిన పొట్లూరి అలేఖ్య చౌదరి, మందడంకు చెందిన సాంబశివరావు 11ఏళ్లుగా ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరుకావడంతో అలేఖ్య తల్లిదండ్రులు పెళ్లికి అభ్యంతరం తెలిపారు. దీంతో ఇంట్లో తెలియకుండా ఆగస్టు 15న పెళ్లి చేసుకుని శ్రీవారి దర్శనార్థం శుక్రవారం తిరుపతి వస్తుండగా తిరుచానూరు పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తన తల్లిదండ్రులతో ప్రాణహాని ఉందని, తమకి రక్షణ కల్పించాలని అలేఖ్య వీడియో మెసేజ్ చేసింది.

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 17, ఆగస్టు 2024



## ఆస్పత్రుల మెరుగైన పనితీరు కోసం

# 30 అంశాల కార్యాచరణ ప్రణాళిక

**అమరావతి,మహానాడు:**
ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య మంత్రిత్వ శాఖ పాత 11 అనుబంధ బోధనాస్పత్రులతోపాటు కొత్త వాటితో సహా అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల నిర్వహణ, ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యత మరియు పనితీరులో మార్పు కోసం ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వచ్చే రోగులు మరియు సందర్శకులకు మెరుగైన సేవలు మరియు సంతృప్తిని కలిగించడమే దీని లక్ష్యం.

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, మీడియా నివేదికలు మరియు గత రెండు నెలల్లో వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వివిధ ఆసుపత్రులను సందర్శించినపుడు వెల్లడైన

విషయాల ఆధారంగా ఈ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాం. ఈ ప్రణాళికను స్వల్ప, మధ్య మరియు దీర్ఘకాలిక చర్యల ద్వారా అమలు చేస్తారు.

వైద్య ఆరోగ్య మంత్రి సూచన మేరకు ఆగస్టు 13న 15 ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, జిజిహెచ్‌ల సూపరింటెండెంట్‌లు, ఇతర ఆసుపత్రుల ప్రతినిధులతో ఆరోగ్య శాఖ జరిపిన భేటీలో వివిధ సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలతో పాటు పలు అంశాల పై దాదాపు ఏడు గంటలకుపైగా చర్చించి, తీసుకోవాల్సిన చర్యలను నిర్ధారించారు.

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రుల్లో అందిస్తున్న వైద్యసేవల్లో మార్పు తీసుకురావడానికి స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక వ్యవధిలో తీసుకునేందుకు నిర్ణయించిన చర్యల వివరాలు ఇలా వున్నాయి.

### స్వల్పకాలిక చర్యలు (3-6 నెలల్లో)..

1. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ (జిజిహెచ్) గురించి ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని సృష్టించడం కోసం ఆసుపత్రి ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలి. మరుగుదొడ్లు, మూత్రశాలలు మొదలైన వాటి నిర్వహణ మరియు బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ను పటిష్టంగా నిర్వహించాలి. తద్వారా ఆసుపత్రుల పట్ల ప్రజల్లో సదాభిప్రాయాన్ని కలుగజేయాలి
2. ప్రాంగణంలోని వివిధ సౌకర్యాలు/భవనాలకు రోగులు/అటెండెంట్‌లకు సులభమైన మార్గనిర్దేశం చేయడం కోసం సరైన సూచిక బోర్డులు ఉండేలా చూడడం. విశాలమైన జిజిహెచ్‌ల ప్రాంగణాల్లో వారు గమ్యాన్ని వెతుక్కోవడానికి కష్టపడకుండా స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, మహాప్రస్థానం వాహనాలు మొదలైన వాటి డిమాండ్ మరియు లభ్యతను సరిగా అంచనా వేసి అవసరాల మేరకు వాటిని ఏర్పాటు చేయాలి.
4. మగ నర్సింగ్ ఆర్డర్లీ (ఎంఎన్‌ఓ)లు, మహిళా నర్సింగ్ ఆర్డర్లీ (ఎఫ్‌ఎన్‌ఓ)లు, ల్యాబ్ మరియు ఇతర సాంకేతిక నిపుణుల కొరతను తక్షణమే అంచనా వేసి పూరించడానికి చర్యలు ప్రారంభించాలి
5. రోగులు/అటెండెంట్‌లను సాదరంగా ఆహ్వానించి సానుకూల దృక్పథంతో వారికి సాయాన్ని అందించడానికి ఫ్రంట్ డెస్క్/రిసెప్షన్ సేవలను బలోపేతం చేయాలి
6. మరిన్ని ఓపి కౌంటర్లు ప్రారంభించి , నర్సింగ్ ట్రైనీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల భాగస్వామ్యంతో రోగులు ఆసుపత్రులకు చేరుకున్న అరగంటలో ఓపి నమోదయ్యేలా చేసి అవాంతరాలు లేని అవుట్ పేషెంట్ (ఓపి) సేవల్ని అందుబాటులోకి తేవాలి
7. అవుట్ పేషెంట్ సేవల గదుల సమీపంలోనే వివిధ పరీక్షల కోసం రక్త నమూనాలు ఇచ్చేలా ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి
8. ప్రతి వైద్యుడు రోజుకు అందించే ఓపి సేవల్ని పర్యవేక్షించి, అవసరాలు, ప్రమాణాల మేరకు చేస్తున్నారా లేదా అనేది విశ్లేషించాలి
9. సీనియర్లు/స్పెషలిస్ట్ వైద్యులు తప్పనిసరిగా ఓపి విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి
10. రక్త పరీక్ష నివేదికలు, ఇతర రోగనిర్ధారణ నివేదికలు మధ్యాహ్నం 2.00 గంటలలోపు రోగులకు అందుబాటులో ఉంచడంతో పాటు వాటిని రోగుల ఫోన్ లకు పంపాలి
11. సాయంత్రం పూట ఓపి సేవలు మ.2.00- సా4.00 సమయంలో నిర్వహించాలి. ఈ సమయంలో వివిధ పరీక్షల నివేదికల మేరకు రోగులకు తగిన వైద్య మార్గదర్శకత్వం/ ప్రిస్క్రిప్షన్ అందించాలి. వారు మరుసటి రోజు లేదా తర్వాత రావలసిన అవసరం లేకుండా చూడాలి
12. వివిధ రోగనిర్ధారణ పరికరాలు మరియు యంత్రాల పనితీరు లభ్యత మరియు రీఏజెంట్ల లభ్యతను సమర్ధవంతంగా పర్యవేక్షించి రోగులు బయటి నుండి పరీక్షలు చేయవలసిన అవసరం లేకుండా చూడాలి
13. బయటి నుండి పరీక్షలు చేయించుకోవాలని రోగిని సూచించినప్పుడు, దానికి సంబంధించిన కారణాల్ని లిఖితపూర్వకంగా తెలపాలి. దీనితో సంబంధిత అన్ని పరికరాలు/రిఏజెంట్‌ల లభ్యత, పనితీరును సరైన విధంగా అంచనా వేయవచ్చు.
14. ఫీడ్‌బ్యాక్ మరియు ఫిర్యాదుల సేకరణ వ్యవస్థ దాదాపు మరుగునపడినందున ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలపై రోగులు/అటెండెంట్‌ల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. వాటి ఆధారంగా దిద్దుబాటు చర్యల్ని చేపట్టాలి.
15. ఫిర్యాదుల సేకరణకు తాళం వేసి పెట్టెలను అన్ని ప్రధాన స్థలాల్లో ఏర్పాటు చేయాలి.
16. రోగుల సహాయకులు యథేచ్ఛగా ఆసుపత్రి విభాగాల్లో సంచరించకుండా వారి కదలికల్ని నియంత్రించాలి. ఓపీ రోగుల కదలికల్ని ఆమేరకు నియంత్రించాలి. ఐపి రోగుల సహాయకుల కదలికల్ని కూడా అవసరం మేరకు నియంత్రించాలి
17. లంచాలు/అవినీతికి వ్యతిరేకంగా ఆసుపత్రి ప్రాంగణం అంతటా ప్రభావవంతమైన సందేశాల్ని ప్రదర్శించాలి. వాటికి వ్యతిరేకంగా రోగులు/అటెండెంట్లు '104'కి కాల్ చేసి ఫిర్యాదు చేయడాన్ని ప్రోత్సహించాలి
18. '108' సర్వీస్ సిబ్బంది మరియు క్యాజువాలిటీ వైద్యుల బృందం మధ్య సమర్ధవంతమైన సమన్వయం ఉండేలా చూడాలి. తీసుకొస్తున్న రోగి పరిస్థితిని ముందుగానే సంబంధిత వైద్యులకు చెప్తే వారు సన్నద్ధంగా ఉంటారు
19. వైద్యులు మరియు ఇతర అన్ని శాఖల సిబ్బంది నిర్దేశించిన పని వేళల మేరకు విధులకు హాజరయ్యేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇప్పటికే రూపొందించిన వివిధ యాప్‌లు, డ్యాష్ బోర్డుల ద్వారా వారి పనితీరును మదుపు చేయాలి
20. ప్రతిప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో నిర్ణీత వ్యవధిలో అందించిన ఓపి సేవలు, ఇన్ పేషెంట్ సేవలు, కష్టతరమైన మరియు ఇతర ప్రధాన శస్త్రచికిత్సలు/సేవల వివరాల్ని క్రమం తప్పకుండా మీడియా ద్వారా ప్రజలకు అందించాలి

### మధ్యకాలిక (ఒక సంవత్సరం) వ్యవధిలో చేపట్టాల్సిన చర్యలు:

1. ఎక్స్-రే యంత్రాలు, సిటి స్కాన్లు, ఎంఆర్ఐ, వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ సిస్టమ్స్ వంటి వివిధ రోగనిర్ధారణ పరికరాలు మరియు యంత్రాలు అవసరాల మేరకు లభ్యమయ్యేలా చర్యలు చేపట్టాలి
2. వివిధ విభాగాల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది మరియు టెక్నీషియన్లు, ఎంఎన్‌ఓలు/ఎఫ్‌ఎన్‌ఓలు వంటి కీలక పోస్టులను భర్తీ చేయడం.
3. ఆపరేషన్ థియేటర్లలో సూక్ష్మ జీవుల సంక్రమణ(ఇన్ఫెక్షన్)ను నివారించడానికి ప్రమాణాలకు అనుగుణంగా శీతలీకరణ (ఏసీ) వ్యవస్థను పటిష్టం చేయాలి
4. ఓపీ, ఐపి ప్రదేశాలలో వీడియోల ప్రదర్శన, వైద్యుల సలహాల ద్వారా సందేశాలను నిరంతరం అందించాలి.
5. ఆసుపత్రుల మధ్య ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించేందుకు వాటి పనితీరు ఆధారంగా అన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులకు రేటింగ్ ఇవ్వడానికి ప్రభుత్వం వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది.

### దీర్ఘకాలిక చర్యలు:

1. అన్ని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులలో కార్డియాలజీ, కార్డియో థొరాసిక్ సర్జరీ, నెఫ్రాలజీ, న్యూరోసర్జరీ, యూరాలజీ, గ్యాస్ట్రో-ఎంటరాలజీ, ఎండోక్రైనాలజీ, క్యాన్సర్ కేర్ (రేడియేషన్ ఆంకాలజీ, రేడియో థెరపీ మరియు సర్జికల్ ఆంకాలజీ ) సూపర్ స్పెషాలిటీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం.
2. గుండె, మూత్రపిండాలు, కాలేయం వంటి అవయవ మార్పిడి సేవల్ని అన్ని చోట్లా కల్పించడం
3. వైద్యులకు సమర్ధవంతమైన డిజిటల్ లైబ్రరీ సేవను ప్రారంభించడం.
4. నాణ్యతతో కూడిన ఆధునిక వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

ఈ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక , సంబంధిత ఇతర నిర్ణయాల్ని వైద్య ఆరోగ్య శాఖ అన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులకు తెలియజేసి, వివిధ అంశాలపై పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి కూడా ఇదే విధమైన ప్రణాళికలు త్వరలో నిర్ధారించబడతాయి.







# అన్నా క్యాంటీన్లతో పేదల కళ్లల్లో ఆనందం

- ప్రజాప్రభుత్వం హయాంలో క్యాంటీన్ల పునరుద్ధరణ ఎంతో సంతోషాన్నిస్తోంది.
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజన ఏర్పాట్లు
- నిర్వహణపరంగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన
- పేదలకు పట్టెడన్నం పెట్టే బృహత్తర కార్యక్రమమిది
- శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యలమంచిలి సుజనా చౌదరి
- పండగ వాతావరణంలో వేడుకగా అన్నా క్యాంటీన్ల ప్రారంభం

**విజయవాడ,**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి గుడివాడలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించగా.. శుక్రవారంజిల్లాలో అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పటమట కోనేరు బసవయ్య చౌదరి జెడ్‌పీహెచ్‌ఎస్, బుడమేరు జంక్షన్, గాంధీ నగర్, వన్ టౌన్ గాంధీ పార్కు వద్ద అన్నా క్యాంటీన్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, శాసనసభ్యులు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజానా చౌదరి, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రూ. 5కే అల్పాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా తదితరాలను ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా వడ్డించారు. స్వచ్ఛమైన తాగు



నీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి గురువారం గుడివాడలో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారని.. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మరో 99 క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఎన్‌డీయే ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమానికి కృషిచేస్తోందని.. కేవలం 60 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. 2014-19లో అన్నా క్యాంటీన్లను విజయవంతంగా నిర్వ హించడం జరిగిందని.. ఆ తర్వాత ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సొంత డబ్బుతో క్యాంటీన్లను నిర్వహించినట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.

### ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు: కలెక్టర్ డా. జి.సృజన

కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 14 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతోందని.. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 క్యాంటీన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అన్నా క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటుచేశామన్నారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని.. మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నా క్యాంటీన్ల నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సృజన వెల్లడించారు.

### ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో... శాసనసభ్యులు గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ పేదల కడుపు నింపే కార్యక్రమం అన్నా క్యాంటీన్లు అని పేర్కొన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిబద్ధతతో కార్యక్రమాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. పూటకు రూ.5 అంటే.. నెలకు రూ. 450తోనే పేదల ఆకలిని తీర్చే బృహత్తర కార్యక్రమమని.. మంచి ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం ఆవకాశం కల్పించిందన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం శరవేగంగా అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని.. ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు శాసనసభ్యులు రామమోహన్ పేర్కొన్నారు. ఈ రోజు ఇద్దరు చిన్నారులు తమ పుట్టిన రోజును పురస్కరించుకొని రూ.50 వేలు చొప్పున చెక్‌ల ద్వారా అన్నా క్యాంటీన్లకు విరాళాలు అందించారని.. ఇలాగే ఎంతోమంది దాతలు ముందుకొస్తున్నారని తెలిపారు.

### కలకాలం కొనసాగాలి: శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేవలం రూ. 5కే కడుపునిండా భోజనం పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించిందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో కలకాలం ఈ కార్యక్రమం కొనసాగాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఓ స్ఫూర్తిగా ప్రజలు ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని శాసనసభ్యులు ఉమామహేశ్వరావు పేర్కొన్నారు.

### బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి: శాసనసభ్యులు సుజనా చౌదరి

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి మాట్లాడుతూ పేదల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్ల నిర్వహణ బృహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పండగ వాతావరణంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్ల ప్రారంభోత్సవం జరగడం చాలా ఆనందాన్నిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చాలా మంది విరాళాలు అందించేందుకు ముందుకొస్తున్నారని.. ఇది ఓ గొప్ప స్ఫూర్తికి తార్కాణమని శాసనసభ్యులు సుజనా చౌదరి పేర్కొన్నారు.

### అవసరమైన మౌలిక వసతుల కల్పన: వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో శుక్రారం 11 అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని.. ప్రతి క్యాంటీన్‌లోనూ అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు.

ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాంటీన్ల నిర్వహణకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జ్‌లను నియమించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్లు డా.ఎ.మహేష్, కేవీ సత్యవతి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 17, ఆగస్టు 2024

# కార్యశీలి అటల్ బిహారి వాజపేయి

◆ ఘన నివాళులర్పించిన మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

న్యూఢిల్లీ,మహానాడు: అనునిత్యం దేశ సేవలో తరించిన కార్యశీలి, ప్రతిక్షణం భరత మాతను స్మరించిన భాగ్యశాలి, నిరాడంబరుడు, అజాత శత్రువు, సహనం ఆయన ఆయుధం, శాంతం ఆయన ఆభరణంగా కలిగిన మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారి వాజపేయి వర్ధంతి న్యూఢిల్లీలో శుక్రవారం జరిగింది. పార్టీ నాయకులు, సహచర కేంద్ర మంత్రిలతో కలిసి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సదైవ్ అటల్ మెమోరియల్ పార్క్‌లో వారి సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి, ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ వాజపేయి నాలాంటి అనేకమంది కార్యకర్తలకు మార్గదర్శి. దేశం కోసం వారు అందించిన సేవలు మరువలేనివి వారి జీవితం ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.






## దళిత మహిళపై థర్డ్ డిగ్రీ

◆ డీఐ సహా నలుగురు కానిస్టేబుళ్లపై ఎఫ్ఐఆర్

షాద్ నగర్, మహానాడు:
షాద్ నగర్ లో సునీత అనే మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. అయితే ఈ వ్యవహారంలో పోలీసులపై తొలి కేసు నమోదైంది. సస్పెన్షన్ లో ఉన్న షాద్ నగర్ డీఐ రాంరెడ్డితోపాటు నలుగురు కానిస్టేబుళ్లపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం, ఉద్దేశపూర్వకంగా హింస, మారణాయుధాలతో దాడి తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు సునీత ఈ నెల 11వ తేదీన ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదైంది.

ఓ దొంగతనం కేసులో సునీతను పోలీస్ స్టేషన్ కు పిలిపించి తీవ్రంగా కొట్టినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాశంగా మారింది. ఈ క్రమంలో ఏసీపీ రంగస్వామి ఘటనపై విచారణ జరిపారు. అనంతరం నివేదికను సైబరాబాద్ సీపీకి సమర్పించగా, నివేదిక ఆధారంగా డీఐతో పాటు ఉన్న కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

## రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణం పరిశీలన

హైదరాబాద్, మహానాడు:
సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పరిశీలించారు. ఈ నెల 20న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సచివాలయం ముందు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే



విగ్రహ ఏర్పాటు పూర్తైనందున ల్యాండ్ స్కేపింగ్, ఇతర పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంత్రులు ప్రాంగణ మ్యాప్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.

## ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, మహానాడు:
గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ గార్లతో తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శుక్రవారం తన ఛాంబర్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో



మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, విప్ బీర్ల ఐలయ్య, ఎంఎస్ ప్రభాకర్ రావు, లేజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ మిథున్ రెడ్డికి సీఆర్పీఎఫ్ భద్రత... మిథున్ రెడ్డికి ప్రత్యర్థుల నుంచి హాని ఉందనే కేంద్ర ఇంటలిజెన్స్ నివేదికతో భద్రత పెంపు.... ఇక నిరంతరంగా మిథున్ రెడ్డికి సీఆర్పీఎఫ్ బలగాలతో భద్రత



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డిఎంకే మాజీ ఎమ్మెల్యే శేఖర్.. కార్యాక్రమంలో పాల్గొన్న మాజీ విప్ బాల్క సుమన్, చెలిమెడా లక్ష్మీనరసింహ రావులు



ఈనెల 18 న ఉప్పల్ శిల్పారామంలో నిర్వహిస్తున్న రక్షాబంధన్ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మని ఆహ్వానించిన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.

## హత్యాచార ఘటనలో పరిహారం వద్దన్న తండ్రి

కోల్‌కతా,మహానాడు:
హత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్ తండ్రి ప్రభుత్వ పరిహారాన్ని నిరాకరించారు. 'నా కుమార్తె మరణానికి పరిహారంగా డబ్బు తీసుకుంటే అది ఆమెను బాధిస్తుంది.అందుకే వద్దని చెప్పా. నా కూతురికోసం లక్షలాది మంది పోరాటం చేస్తున్నారు.వారంతా నా కూతుళ్లు, కొడుకులే.కేసు విచారణలో ఉన్నందున CBIకి ఇచ్చిన వివరాలను బయట చెప్పలేను. నిందితులను కఠినంగా శిక్షిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.' అని తెలిపారు.




## ఈ పురుగు ధర.. అక్షరాలా 75 లక్షలట

(జానకీదేవి, తణుకు)
నమ్మలేకపోయినా ఇది నమ్మాల్సిన నిజం. అసలు ఒక కీటకమేమిటి? అన్నేసి లక్షల ధర పలకడమేమిటని కదా మీ అందరి ఆశ్చర్యం? అవును. మరదే ఆశ్చర్యం! వివరాలు తెలిస్తే నోరెళ్లబెట్టాలంతే. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కీటకాలలో 'స్టాగ్ బీటిల్' ఒకటి. ఈ పురుగును ప్రమాదకర వ్యాధులకు సంబం ధించిన మందుల తయారీ కోసం పెద్ద ఎత్తున ఫార్మా కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. దానివల్ల అంతరించిపోయే కీటకాల జాతుల జాబితాలో స్టాగ్ బీటిల్ కూడా చేరిపోయింది. అయితే.. ఒక స్టాగ్ బీటిల్ కీటకానికి రూ. 75 లక్షల దాకా రేటు వస్తుందని అంటు న్నారు. ఈ కీటకాలు సాధారణంగానైతే 3 నుంచి 7 సంవత్సరాలు బతుకుతాయి.





మంగళగిరి నియోజకవర్గంలోని రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి అన్న క్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ.



హిందూపురంలో అన్న క్యాంటీన్‌లు ప్రారంభించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



రామచంద్రపురం నియోజకవర్గం.... రామచంద్రపురం పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి సుభాష్, ఎంపీ గంటి హరీష్, కలెక్టర్ మరియు ఎన్డీఏ శ్రేణులు



కుప్పంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఇంచార్జ్ పీఎస్ మునిరత్నం, పి.మనోహర్



## ఆంధ్రరత్న భవన్‌లో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి జయంతి

విజయవాడ, మహానాడు:
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి జయంతి కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో జరిగింది. విజయభాస్కర్ రెడ్డి ఆయన రాజకీయ జీవితంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఆరు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఇలా అనేక పదవులు అలంకరించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.గురునాథం, అన్సారీ, నరహరశెట్టి నరసింహారావు, శాస్త్రి, భేగ్, వేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 17, ఆగస్టు 2024





## మచిలీపట్నంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి కొల్లు

**మచిలీపట్నం, మహానాడు:** మచిలీపట్నంలోని మూడు స్తంభాల కూడలిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను శుక్రవారం భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలసౌరి, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జనసేన మచిలీపట్నం నియోజక వర్గ ఇన్చార్జ్ బండి రామకృష్ణ, నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, కుంచె నాని, పిప్పళ్ళ కాంతారావు, జనసేన నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులంతా పాల్గొన్నారు.

## కలెక్టర్ వారూ నన్ను మరచిపోయారా?

**(ఎస్.శ్రీనివాసరావు, విజయనగరం)**

అయ్యా.... విజయనగరం జిల్లా కలెక్టర్ వారూ.....నన్ను మరచిపోయారు... ఇది మీకు న్యాయమా? జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రివర్యులారా.. మీరు కూడా మరచిపోవడం న్యాయమా? విజయనగరం జిల్లా అధికార యంత్రాంగమా.... నన్ను మరచిపోవడం మీకు న్యాయం కాదు కదా.. విజయనగరం జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులారా.... శాసన సభ్యులారా..... జిల్లా పరిషత్ చైర్మన్ వారూ....ఇతర ప్రజాప్రతినిధులారా..మీరు కూడా నన్ను మరచిపోవం తగదు...



**హలో..నేనండి.....**

నన్ను గుర్తించరూ....ఎవరు అనుకొన్నారా... నేనండి విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న బోసిపోయిన జాతీయ జెండాని...

**నా చరిత్ర...**

నేను విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న జాతీయ జెండాని. నన్ను ఒక జిల్లా కలెక్టర్ వారు ఇక్కడ ఏర్పాటు చేశారు..

**నేను గాలి విస్తే..**

రెపరెపలాడుతూ... అందరికీ ఆనందం పంచి ఇచ్చే చూడ ముచ్చటగా ఉంటూ మూడు రంగులతో ఎగురుతూ ఉండే జాతీయ జెండాను ..

**నన్ను ఎలా గాలికి వదిలేసారో నన్ను చూడండి...**

ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవానికి కూడా నన్ను గుర్తించకపోవడం మీకు బాధగా లేదా... ఎన్నిసార్లు సిగ్గు విడిచి చెబుతాను నేను...

నేను బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉండి భారతీయులకు అండగా ఉండి తెల్ల దొరలను అనగా బ్రిటిష్ వారినుండి విడుదల కలిగించేందుకు నన్ను బహుగా వాడుకొని నేటి వరకు భారత దేశంలో అత్యంత ఆదరణతో నన్ను అందరూ గౌరవిస్తున్నారు.. అయితే విజయనగరం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం వద్ద ఒకప్పటి జిల్లా కలెక్టర్ హరిజవహర్ లాల్ గారు నన్ను ఏర్పాటు చేశారు... ఆ తరువాత వచ్చిన జిల్లా కలెక్టర్లు నన్ను పట్టించుకోకుండా గాలికి వదిలేసారు... జాతీయ జెండానైనా నన్ను స్వయానా జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ముందే ఇలా నన్ను వదిలేస్తే ఇక మిగిలిన అధికారులు నన్ను ఎలా గౌరవిస్తారు.... నా బాధ ఎవరికి చెప్పుకోవాలి... నన్ను ఎత్తి పట్టుకొని మన జాతిపిత, స్వాతంత్ర సమరయోధులు బ్రిటిష్ వారి చేతులు నుండి యావత్తు భారత జాతికి విముక్తి కల్గించిన విషయం విజయనగరం జిల్లా అధికారులు మరచిపోవడం న్యాయం కాదు కదా...

నన్ను ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం దగ్గరికి వస్తున్నా... ఇన్నాళ్లు మరచిపోయిన.... ఇప్పుడు అయినా నన్ను గుర్తించకపోవడం

బాధాకరంగా ఉంది నాకు....

ఆగస్టు 15 తేది స్వతంత్ర దినోత్సవం రోజు కూడా మరచిపోవడం విచారకరం....

గల్లీ, గల్లీలో నన్ను అందరూ గుర్తించి ఓ పండగ వాతా వరణం జరుపుకొన్నారు..

ఒక జిల్లా కలెక్టర్‌గా తమరు మర్చిపోవడం విచారకరం..

కొందరు నాపై భక్తిభావం ఉన్నవారు ఎన్నిసార్లు విజయ నగరం కలెక్టర్‌గా మీ దృష్టికి తీసుకోని వచ్చినా ఫలితం లేదు. ఈ బాధ నాలో ఉంది...

నాతో పాటు నా పక్కన మీకు కనిపిస్తున్న విజయనగరం రైల్వే స్టేషన్ వద్ద నిర్మించిన నన్ను ఎలా గౌరవం ఇస్తున్నారు అన్న విషయం గౌరవ జిల్లా కలెక్టర్ గా, జిల్లాఅధికార యంత్రాంగం, కానీ గుర్తించకపోవడం విచారకరం.. ఇప్పటి కైనా గుర్తిస్తారని ఓ చిన్ని ఆశ...

**ఇట్లు**

అనేక వందనాలు తెలియ చేస్తూ...
విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఒక జాతీయ జెండాని....

## సర్దార్‌గా ఖ్యాతి గడించిన గొప్ప నేత గౌతు లచ్చన్న

- **టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**

**విజయవాడ,మహానాడు:** స్వాతంత్ర్యం రాకముందు.. వచ్చిన తర్వాత రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న అని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతిని పురస్కరించుకొని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి లచ్చన్న చిత్ర పటానికి శుక్రవారం పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో ఎన్నో ఉద్యమాలు నడిపిన మహోన్నత నేత సర్దార్ గౌతు



లచ్చన్న అని, గౌతు లచ్చన్న కార్యదక్షత, ఉక్కు సంకల్పం వల్లే ఆయనకు సర్దార్ అనే పేరు వచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఎగసిపడ్డ రాజకీయ కెరటమని, తాను నమ్మిన సిద్ధాంతం కోసం పదవులను సైతం త్యాగం చేశారని పేర్కొన్నారు. తన రాజకీయ గురువు ఎన్‌జి రంగా కోసం ఎంపీ పదవిని సైతం త్యాగం చేశారని దేవినేని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వండి

- **అంబేడ్కర్ విగ్రహంపై దాడి ఘటనకు సంబంధించి ప్రభుత్వానికి జాతీయ ఎస్సీ కమిషన్ నోటీస్**

**న్యూఢిల్లీ,మహానాడు:** విజయవాడలోని అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం మీద దాడికి సంబంధించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఫిర్యాదుపై జాతీయ ఎస్సీ కమిషన్ స్పందించింది. ఈ ఘటన తరవాత తీసుకున్న చర్యలపై వారం రోజుల్లో సమగ్ర నివేదిక (యాక్షన్ టేకెన్ రిపోర్ట్–ఏటీఆర్) ఇవ్వాలని జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశించింది.

ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీకి సంయుక్తంగా లేఖ రాసిన జాతీయ ఎస్సీ కమిషన్, ఒకవేళ ఆ నివేదిక సమర్పించకపోతే, తమకు చట్టబద్ధంగా ఉన్న అధికారాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని, ఆ నోటీస్‌లో




స్పష్టం చేసింది. విజయవాడలో అంబేడ్కర్ స్మృతివనంలో విగ్రహంపై దాడికి సంబంధించి గత బుధవారం జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానాను కలిసిన వైయస్సార్‌సీపీ నేతలు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేశారు.

## అన్న క్యాంటీన్లు నిరంతరం కొనసాగిస్తాం...

- **రూ. 15లకే పేదలకి మూడు పూటలా నాణ్యమైన భోజనం**
- **రాష్ట్రంలో మొత్తం 100 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం**
- **గత వైసీపీ ప్రభుత్వం నిరుపేదల కడుపుకొట్టింది**
- **ఎంతో మంది దాతలు ముందుకొస్తున్నారు**
- **ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నాం**
- **నెల్లూరు చేపల మార్కెట్ వద్ద అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన**
- **రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

నెల్లూరు, మహానాడు: నిరుపేదలకు రూ. 15లకే మూడు పూటలా కడుపు నిండా నాణ్యమైన భోజనం పెట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను నిరంతరం కొనసాగిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం చేపల మార్కెట్ వద్ద అన్నా క్యాంటీన్ ను శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ముందుగా మంత్రి నారాయణకి స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిరుపేదలకు స్వయంగా మంత్రి నారాయణే టిఫిన్ వడ్డించి ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. నారాయణ సార్ చాలా బాగుంది సార్... అని చెప్పడంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ నేతలు, నిరుపేదలతో కలిసి ఆయన కూడా అల్పాహార విందు చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. నిన్న మధ్యాహ్నం సీఎం నారా చంద్ర బాబునాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్ ప్రారంభించారన్నారు. ఈ రోజు ఉదయం 7.30 గంటలకే రాష్ట్రంలో 99 క్యాంటీన్లు, మంత్రులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు ప్రారంభించాలని ఆదేశించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 99 అన్న క్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు.

2014 –19 టీడీపీ ప్రభుత్వంలో 203 క్యాంటీన్ల ప్రభుత్వం మంజూరు చేసిందని, 183 క్యాంటీన్లు అప్పుడే ప్రారంభించామని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసి నిరుపేదల కడుపుకొట్టిందని మండిపడ్డారు. కేవలం రూ. 5లకే ప్రతీ పేదవాడు చక్కగా నాణ్యమైన ఆహారాన్ని తింటున్నాడన్నారు. భారతదేశంలో కూడా ఇలాంటి అన్న క్యాంటీన్లు లేవన్నారు. రోజుకి రెండు లక్షల 25 వేల మంది అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్నారన్నారు. అలాంటి క్యాంటీన్లను మూసేయడం దారుణమన్నారు. అలాగే పేదలకు అవసరమైన ప్రదేశాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు.

ముఖ్యంగా మటన్, చేపలు, కూరగాయల మార్కెట్లకు అధికంగా నిరుపేదలు ఉదయమే వచ్చేస్తారన్న ఉద్దేశంతో వారందరూ రూ. 5లకే కడుపు నిండా భోజనం తినాలనే టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తీసుకువచ్చిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో వాగ్దానం చేశారని ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నారన్నారు. వంద రోజుల్లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని... అధికారంలోకి వచ్చిన రెండు



నెలల్లోనే 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మిగిలినవి సెప్టెంబర్ నెల ఆఖరిలోగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

అదే విధంగా రూరల్ నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిన్ననే సీఎం చెప్పారన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం కొందరు దాతలు ముందుకు వస్తున్నారన్నారు. అందులో శ్రీనివాసరావు అనే దాత రూ. కోటి రూపాయలు ఇచ్చారన్నారు. అలాగే ముఖ్యమంత్రి భార్య కూడా కోటి రూపాయలు ఇచ్చారని గుర్తు చేశారు. నిన్న గుడివాడలో అన్న క్యాంటీన్ దగ్గర మరో రూ. 58 లక్షలు విరాళాలను దాతలు అందచేశారన్నారు. ఈ విధంగా కార్పస్ ఫండ్ డెవలప్ చేసి అన్న క్యాంటీన్లను పర్మినెంట్‌గా ఉంచాలని సీఎం చెప్పారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఏదైతే మెనూ ఉందో ఇప్పుడు కూడా అదే మెనూను కంటీన్యూ చేస్తున్నామన్నారు. అదే ధరలు... ఏం పెంచడం లేదన్నారు. స్వచ్ఛంద సంస్థ అయిన అక్షయపాత్ర వాళ్లకి ఇచ్చామన్నారు. ఒక్కో వ్యక్తికి రోజుకు 90 రూపాయలు ఖర్చు చేస్తున్నామని...కానీ తమ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన రుచికరమైన ఆహారం 15 రూపాయలకే మూడు పూటలా అందిస్తున్నామన్నారు. మిగతా రూ. 75లు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటీసీ విజేత రెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం నుండి ముంబైకి నూతన సర్వీస్ ప్రారంభించిన ఇండిగో

**ప్రయాణికులకు తొలి బోర్డింగ్ పాస్ ఇచ్చి సర్వీక్ ప్రారంభించిన ఎంపీలు వల్లభనేని బాలశౌరి,కేశినేని చిన్ని,ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు,ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత రెడ్డి**

**రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రాంతాలకు విమాన సర్వీసులు : ఎంపీ వల్లభనేని బాలశౌరి**

**విజయవాడ,మహానాడు:** విజయవాడ నుండి ముంబైకి రెండవ విమానంగా నేడు ఇండిగో సంస్థ ప్రారంభించడం జరిగింది. ఏపీ నుండి పౌర విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు ఉండడంతో గన్నవరంకు మరిన్ని సర్వీసులు పెరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక గన్నవరం విమానాశ్రయం నుండి సర్వీసులు గణనీయంగా పెరిగాయి.రాజధానికి దగ్గరగా ఉండడంతో ప్రయాణికుల రద్దీ పెరిగింది. గన్నవరం విమానాశ్రయం నుండి రానున్న రోజుల్లో పలు అంతర్జాతీయ ప్రాంతాలకు విమాన సర్వీసులు రానున్నాయి.

**వచ్చే మే నెలలకి నూతన టెర్మినల్ భవనం ప్రారంభం: ఎంపీ కేశినేని చిన్ని**

ఇండిగో విమాన సర్వీస్ ప్రారంభం కావడం శుభసూచికం. విజయవాడ నుండి ముంబైకి ప్రయాణికుల రద్దీ బాగా పెరిగింది. అమరావతి నుండి ప్రపంచ నలుమూలలకు నడిపేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కోరాం. దేశ రాజధాని ఢిల్లీకి మరో సర్వీస్ రావడం



జరుగుతుంది.వచ్చే మే నెలలకి నూతన టెర్మినల్ భవనం ప్రారంభం కానుంది.

**నిర్వాసితులకు న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

ముంబైకి నూతన సర్వీసులు ప్రారంభ కావడానికి కృషి చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు,సీఎం చంద్రబాబు, ఎంపీలకు ధన్యవాదాలు. గత ప్రభుత్వంలో నూతన భవనాన్ని నిర్మించడంలో కాలయాపన చేశారు. ఎయిర్ పోర్ట్ విస్తరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేస్తాం.బ్రిటిష్ కాలం నాటి ఎయిర్ పోర్ట్ ని టీడీపీ హయాంలోనే అభివృద్ధి చెందింది. ఎక్కువ శాతం NRIలు గన్నవరం చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు ఉన్నారు. గన్నవరం నుండి అంతర్జాతీయ సర్వీసులు పెరిగితే, హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదు. సీఎం చంద్రబాబు కృషితో నూతన అంతర్జాతీయ టెర్మినల్ భవనం ప్రారంభం కానుంది.

## తుంగభద్ర డ్యామ్ లో స్టాప్ లాగ్ గేట్ అమరికలో మొదటి భాగం పూర్తి

**- చంద్రబాబు అభినందనలు**

**సమిష్టిగా పనిచేసి విజయం సాధించారన్న ముఖ్యమంత్రి**

**అమరావతి:** తుంగభద్ర డ్యామ్‌లో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేట్ అమరిక ప్రక్రియ విజయవంతం అవ్వడంపై సిఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 6 రోజుల క్రితం ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడంతో అనివార్యంగా డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయాల్సి వచ్చింది.

డ్యామ్ నుంచి దాదాపు 60 టిఎంసి నీటిని విడుదల చేస్తే తప్ప స్టాప్ లాగ్ గేట్ అమర్చడం సాధ్యం కాని పరిస్థితిలో అధికారులు అత్యంత సమర్థవంతంగా పనిచేసి నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న సమయంలోనే స్టాప్ లాగ్ గేటు అమరిక ప్రక్రియ ప్రారంభించారు. ఎపికి చెందిన రిటైర్డ్ అధికారి కన్నయ్యనాయుడు నేతృత్వంలో యుద్ధ ప్రాతిపదికన గేట్లు డిజైన్లు చేయించి పనులు మొదలు పెట్టారు. మూడు భాగాలుగా చేపట్లే ఈ ప్రక్రియలో మొదటి భాగాన్ని విజయవంతంగా కొద్ది సేపటి క్రితం పూర్తి చేశారు.

గేటు అమరిక విషయంలో ఎపి ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వానికి అవసరమైన సాయాన్ని అందించింది. గేట్ అమరిక పరిణామాలను అనంతపురం జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఉన్నా, నీటి ప్రవాహం ఉన్న సమయంలో స్టాప్ లాగ్ గేటు విజయవంతంగా అమర్చడాన్ని చంద్రబాబు అభినందించారు. సమిష్టి కృషితో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని సిఎం అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయిన సిబ్బంది, కార్మికులు, అధికారులకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. విపత్తు సమయంలో ముందుకు వచ్చి పనిచేసిన రిటైర్డ్ అధికారి కన్నయ్య నాయుడుకు సిఎం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పని మొత్తం పూర్తి అయ్యేవరకు సమన్వయంతో పనిచేసి సమస్యను పూర్తిగా అధిగమించాలని రాష్ట్ర అధికారులు, మంత్రులకు సిఎం సూచించారు.




9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 17, ఆగస్టు 2024











అన్న క్యాంటీన్లతో ఆకలికి ఫుల్ స్టాప్ పడింది. పెత్తందారీ జగన్ అన్న క్యాంటీన్లు మూసేసి పేదవారి నోటి దగ్గర ముద్ద లాగేసాడు. ప్రజా ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడం ఎంతో ఆత్మసంతృప్తిని ఇచ్చింది. ఈ రోజు స్థానిక నేతలతో కలిసి మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లిలోని నులకపేట, మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్లను ప్రారంభించాము. అందరితో కలిసి రుచికరమైన టిఫిన్ చేసాను. అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది. మీరు కూడా ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనండి. మీ జన్మదినం లేదా పిల్లల జన్మదినం రోజున నలుగురికి అన్నదానం చేయండి. ఈ వెబ్ సైట్ ద్వారా https://annacanteenstrust.ap.gov.in డొనేషన్ ఇచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావొచ్చు.






















జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 17, ఆగస్టు 2024

# కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం తథ్యం

(మొదటిపేజీ తరువాయి..)

చల్లుతురా? కవిత బెయిల్‌పై కావాలనే బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం.

కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తానన్నట్లుంది కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరు

బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని, అందులో భాగంగానే కవితకు బెయిల్ రాబోతుందంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. కవితకు బెయిల్ ఇవ్వాలా? వద్దా? అనేది న్యాయ స్థానం పరిధిలోని అంశం. కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం? ఆప్ పార్టీని వలీనం చేసుకుంటేనే ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు బెయిల్ వచ్చిందా? ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతూ రాజకీయ లబ్ది కోసం న్యాయస్థానంపై బురద చల్లి కోర్టుల ప్రతిష్టను తగ్గించడం దుర్మార్గం. బీజేపీని బదనాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారు.

బీఆర్ఎస్ పార్టీది ముగిసిన అధ్యాయం. ప్రజలు ఛీత్కరించిన ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదు. బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోంది. పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు. అతి త్వరలోనే కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనమవడం తథ్యం. కేసీఆర్ ను ఏఐసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్‌ను పీసీసీ చీఫ్, హరీష్ రావుకు మంత్రి, కవితకు రాజ్యసభ పదవులు ఖాయం. అంత ఉబలాటముంటే రాజ్యసభ ఎన్నికలొస్తున్నందున కవితను కాంగ్రెస్ పక్షాన రాజ్యసభకు పంపినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

గతంలోనూ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవడంతోపాటు మంత్రి పదవులు పంచుకున్న చరిత్ర కాంగ్రెస్‌కు ఉంది. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్‌ట్యాపింగ్ సహా అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడ్డ కేసీఆర్, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నది కాంగ్రెస్ పార్టీయే. బీఆర్ఎస్ తో కాంగ్రెస్ దాగుడు మూతల వ్యవహారం జగమెరిగిన సత్యం. నువ్వు కొట్టినట్లు చేయ్... నేను ఏడ్చినట్లు చేస్తానన్నట్లుంది కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తీరు...

సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కాళేశ్వరం సహా అనేక అంశాల్లో వేల కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ కేసీఆర్, కేటీఆర్ లను జైలుకు పంపాలి. కేసీఆర్ కుటుంబ ఆస్తులను జప్తు చేయాలి. లేనిపక్షంలో దాగుడుమూతలాడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణ పాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

# త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తా...

(మొదటిపేజీ తరువాయి..)

తీరును ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడంతోనే హైదరాబాద్ వేగంగా పురోగతి చెందుతోందన్నారు.. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్టు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగో నగరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్-ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి



చేయనున్నామని చెప్పారు. ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామని రేవంత్ చెప్పారు. నవ తరం పరిశ్రమల అవసరాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్తులో ఆయా పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్రను ఛైర్మన్‌గా, మరో పారిశ్రామిక వేత్త శ్రీనివాస రాజును వైస్ ఛైర్మన్‌గా నియమించామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు.

ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తాం. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని సీఎం ఆహ్వానించారు. ఇదిలావుండగా, పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు, చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్ యాంగ్ లియూకి వివరించారు.

### పారిశ్రామిక అనుకూల విధానాలు భేష్: యాంగ్ లియూ

ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో మీ విజన్ అద్భుతంగా ఉందంటూ యాంగ్ లియూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు. తాను సాధ్యమైనంత త్వరలోనే హైదరాబాద్ ను సందర్శిస్తానని తెలిపారు.

అంతకుముందే తమ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్, సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని ఆయన చెప్పారు.

భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్) జయేష్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎక్సటర్నల్ ఎంగేజ్‌మెంట్), ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ డాక్టర్ ఎస్కే శర్మ, ఫాక్స్ కాన్ నుంచి సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్ చెన్, సీబీజీ జీఎం జొ వూ, చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్, సీఎస్‌బీజీ డిప్యూటీ జీఎం సూ, షో కూ, సీ-గ్రూప్ మేనేజర్ సైమన్ సంగ్, సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ తదితరులు పాల్గొన్నారు.

# రఘురామరాజు 'ఉండి క్యాంటీన్లు'

(మొదటిపేజీ తరువాయి..)

తెలిపారు.

ఇంకా రఘురామకృష్ణంరాజు ఏమన్నారంటే..

పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలన్న అన్న ఎన్టీఆర్ గారి స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్ల ప్రారంభించారని ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు తెలిపారు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ఆనవాళ్లు లేకుండా చేయడానికి మూసి వేయడమే కాకుండా, స్ట్రక్చర్లను ధ్వంసం చేసిందని విమర్శించారు. మళ్లీ అన్నా క్యాంటీన్లను పునర్నిర్మించుకొని, ధ్వంసమైనచోట కొత్త స్ట్రక్చర్లను నిర్మించి స్వాతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా తిరిగి వంద అన్నా క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా గుడివాడలో అన్నా క్యాంటీన్ ప్రారంభించారని తెలిపారు. ప్రస్తుతానికి 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించినప్పటికీ, రానున్న 45 రోజులలో మరో 103 నుంచి 105 అన్నా క్యాంటీన్లను ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్ల కేవలం పట్టణ ప్రాంతాలలో మాత్రమే ఏర్పాటు చేస్తున్నారు.

ఉండి నియోజకవర్గ పరిధిలో ఒక చిన్న మునిసిపాలిటీ మాత్రమే ఉంది. స్థానికంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని మంత్రి నారాయణ ను కోరాను. ప్రస్తుతానికి అన్నా క్యాంటీన్ల జాబితాలో ఉండి నియోజకవర్గం పేరు లేదు. ఉండి నియోజకవర్గాన్ని కూడా అన్నా క్యాంటీన్ల జాబితాలో చేర్చాలని మంత్రి నారాయణను కోరాను. క్యాంటీన్ నిర్వహణకు అయ్యే ఖర్చులో 60 శాతం తామే భరిస్తామని మంత్రికి వివరించాను.

మధ్యాహ్న భోజనానికి దాతల ద్వారా విరాళాలను స్వీకరించి పేదలకు ఉచితంగానే అన్నదానాన్ని చేపట్టనున్నట్టు వెల్లడించాను. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు, తమ తల్లిదండ్రుల పుట్టినరోజు, తాత ముత్తాతల వర్ధంతి రోజు అన్నదానానికి అవసరమైన డబ్బును భరిస్తే, వారి పేరిట అన్నదాన కార్యక్రమాన్ని చేపడతామని మంత్రికి వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### గ్రామీణ ప్రాంతంలో అన్నా క్యాంటీన్ల స్ఫూర్తితో క్యాంటీన్ల ఏర్పాటు

అన్నా క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసేందుకు ప్రొవిజన్ లేకపోవడంతో, సొంతంగా క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. అన్నా క్యాంటీన్ల మెనూకు ఏమాత్రం తగ్గకుండా ఆకలితో అలమటించే పేదవారి కడుపు నింపేందుకు గ్రామీణ ప్రాంతమైన ఉండి నియోజకవర్గ పరిధిలోను రెండు నుంచి మూడు ప్రాంతాలను ఎంపిక చేసి క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మేజర్ గ్రామపంచాయతీలలో అన్నా క్యాంటీన్‌లో ఏర్పాటు ప్రొవిజన్ లేదని, అందుకే సొంతంగా స్థానిక ప్రజల సహాయ సహకారాలతో దాతలు, మిత్రుల అండదండలతో అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి నాటికి క్యాంటీన్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు.

అన్నా క్యాంటీన్ పేరును ఉపయోగించడానికి లేదని, ఆ పేరును ఉపయోగిస్తే అన్నా క్యాంటీన్ మెనూ అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అన్నా క్యాంటీన్ల ఉదయం బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి కి 500 మంది పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందజేస్తారన్నారు. అయితే గ్రామీణ ప్రాంతంలో రాత్రిపూట ఎవరు భోజనానికి వచ్చే అవకాశం ఉండదని పేర్కొన్న రఘురామ కృష్ణంరాజు, మధ్యాహ్నం 200 మందికి ఉచితంగా భోజనం అందజేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరికి పుట్టినరోజు, పెళ్లిరోజు అన్నది సర్వసాధారణం. అలాగే పుట్టిన వారు గిట్టక తప్పదు కాబట్టి తాము ప్రేమించే తల్లిదండ్రుల, తాత, ముత్తాతలను సంస్మరణార్థం వారి వర్ధంతి రోజులలో అన్నదాన కార్యక్రమానికి చేయూతనివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో శ్రేష్టమైనదని పేర్కొన్న ఆయన, అందుకే దేవాలయాలలో, ఇతర ప్రార్ధనా మందిరాలలో అన్నదానానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు.

దేశంలోని సిక్‌ల గురుద్వారాలలో అన్నదాన కార్యక్రమం ఒక మహా యజ్ఞంలా కొనసాగుతోందని, ఆకలితో అలమటించే ఏ మతస్థుడైన అక్కడికి వెళితే భోజనం పెడతారన్నారు. ఆకలితో ఉన్న వాడికి అన్నం పెట్టడం మన జాతి సంస్కృతి అని పేర్కొన్న రఘురామ కృష్ణంరాజు, అది మన సాంప్రదాయమని వెల్లడించారు. 200 మందికి అన్నదానం చేస్తే రోజుకు 10 వేల రూపాయలు ఖర్చు అవుతుందని, నెలకు మూడు లక్షలు, సంవత్సరానికి 36 లక్షల రూపాయలు ఖర్చవుతుందన్నారు.

ఇలా తమ పుట్టినరోజు, పెళ్లిరోజుతోపాటు, తమకిష్టమైన వారి సంస్మరణార్థం అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఎంతోమంది ముందుకు వస్తారని ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఉండి, ఆకివీడు, మొగల్లు మేజర్ గ్రామపంచాయతీల పరిధిలో క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు తెలిపారు. ప్రతిరోజు 200 మంది పేదవారికి అన్నదానం చేస్తే పదివేల రూపాయలు ఖర్చవుతుందన్న ఆయన , ఆ పదివేల రూపాయల ఖర్చును భరించే వారి పేరిట అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతామన్నారు.

క్యాంటీన్ ప్రాంగణంలో ఒక పెద్ద స్క్రీన్ ఏర్పాటుచేసి అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టే వారి ఫోటోలతో పాటు, వారి కుటుంబ సభ్యుల ఫోటోలను ఒక సంకలనం గా రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఒక వీడియోగా మా ఆఫీస్ సిబ్బంది చేత షూట్ చేయించి, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన వారికి పంపించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. దీనితో, తాము వెచ్చిస్తున్న డబ్బులు సద్వినియోగమయ్యాయన్న తృప్తి వారికి కలుగుతుందన్నారు.

పేదవారికి, తినడానికి అన్నం లేని వారి ఆశీర్వాదం ఎంతో పవర్ఫుల్, అన్నదానం చేసిన వారికి వారి ఆశీర్వాదాలు ఉంటాయని తెలిపారు. ఒక మంచి పని చేశామన్న సంతృప్తి తో పాటు, తమ ప్రాంతం వారికే భోజనాన్ని పెట్టామన్న ఆత్మ సంతృప్తి కలుగుతుందని తెలిపారు. ఉండి నియోజకవర్గ పరిధిలో దాతలకు కొదవలేదు. దాతలంతా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

### రద్దీగా ఉండే ప్రాంతాలలో క్యాంటీన్ల ఏర్పాటు

ఉండి నియోజకవర్గ పరిధిలోని రద్దీగా ఉండే ప్రాంతాలలో క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు రఘురామకృష్ణంరాజు తెలిపారు. అన్నదానం చేయాలనుకునేవారు ముందుగానే స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, అన్నదానానికి 10 రోజుల ముందుగానే డబ్బులు చెల్లించాలన్నారు. లేకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న మరొకరికి ఆ స్లాట్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఉండి, పాలకోడేరులలో తప్పనిసరిగా క్యాంటీన్లను ఏర్పాటు చేయాలి.

ఆకివీడులో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయవచ్చు. లేకపోతే మనమే ఏర్పాటు చేసుకోవాలి. ఐ భీమవరానికి చెందిన సత్యనారాయణ రాజు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఈరోజు వరకు అన్నదానాన్ని కొనసాగిస్తున్నారు. క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు కొనసాగిస్తానని చెప్పారు.

క్యాంటీన్ ఏర్పాట్లకు ఒక విధంగా సత్యనారాయణ రాజు కూడా మనకు స్ఫూర్తి. దాతలు ఉన్నప్పుడు క్యాంటీన్ల నిర్వహణ పెద్ద కష్టమేమీ కాదని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. గ్రామీణ ప్రాంతమైన ఉండి నియోజకవర్గం ప్రజలు, దాతృత్వంలో పట్టణ ప్రాంతాల వారికి ఏమాత్రం తీసి పోరని తెలిపారు. స్థానికులే కాకుండా, ఇతర ప్రాంతాలకు చెందిన మనసున్న వారి వద్ద నుంచి కూడా క్యాంటీన్ల నిర్వహణ కోసం అవసరమైతే నిధులను సేకరించడం జరుగుతుందన్నారు.

ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టడానికి ఒక వేదికగా ఉంటూ అవసరమైతే డబ్బులను ఖర్చు చేయనున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. మన సంకల్పం మంచిదైతే ప్రపంచమంతా మనతోనే ఉంటుందన్న ఆల్ కెమిస్ట్ అనే ఒక ఆంగ్లనవల కథాంశాన్ని నేను నమ్ముతానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

ఇప్పటివరకు నేను చేపట్టిన కార్యక్రమాలన్నీ అనుకున్నవి అనుకున్నట్లుగా జరుగుతున్నాయని తెలిపారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలన్న చంద్రబాబు నాయుడు ఆలోచనలలో నుంచి పుట్టిన క్యాంటీన్ల నిర్వహణ అన్న ఐడియా ను, ఉండి నియోజకవర్గంలో అమలు చేస్తానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### మూడు నెలల్లో గంజాయి భూతాన్ని అరికడతా

ఉండి నియోజకవర్గ పరిధిలో రానున్న మూడు నెలల వ్యవధిలో గంజాయి భూతాన్ని అరికడతానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ముందు గంజాయి ఎక్కడినుంచి సరఫరా అవుతుందని సమాచారాన్ని కనిపెట్టాలన్నారు. ఇదొక పెద్ద రాకెట్, వీరు ఎవరినైనా ఇట్లే కొనుగోలు చేయగలరన్నారు. శాసనసభ్యులు కూడా గంజాయిని అరికట్టడానికి పోలీసు ఉద్యోగం చేయాలని ఆయన పేర్కొన్నారు.

గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు ఉక్కు పాదం మోపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కోరుతానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడు గంజాయి అన్నదే పెద్ద సమస్యగా మారిందని ఆయన పేర్కొన్నారు. గంజాయి మత్తులో ఉచ్చం, నీచం మరిచి ఒకడు ఆవు పొదుగును కోయగా, మరొకడు గేదెను రేప్ చేశాడంటే ఆడవారు కనిపిస్తే వదులుతారా అని ఆందోళన వ్యక్తం చేశారు.

పసి పిల్లలపై కూడా గంజాయి మత్తులోనే హత్య, హత్యాచారాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కొంత పోలీసుల సహకారంతోనే గంజాయి సరఫరా జరుగుతోందన్నది నా నిశ్చితాభిప్రాయమని తెలిపారు. స్కూళ్ల వద్ద బడ్డీ కొట్టులు ఏర్పాటుచేసి, ఆ బడ్డి కొట్టుల ద్వారా గంజాయి సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు.

ఇటీవల విచారిస్తే రాత్రిళ్లు స్మశానాలను కేంద్రంగా చేసుకొని గంజాయిని సేవిస్తున్నట్లుగా తెలుస్తోందని, స్మశానాల వద్ద గంజాయిని సేవించి ఇంటికొచ్చే దారిలో అత్యాచారాలను జరుపుతున్నారన్నారు. ఇటీవల గంజాయి మత్తులో ఒక వ్యక్తిని హత్య చేసి రైల్వే ట్రాక్ పై వేశారని గుర్తు చేశారు. పోలీసులు తలుచుకుంటే గంజాయి సరఫరాను అడ్డుకోగలరని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత లు గంజాయి సరఫరాను కట్టడి చేయగలరన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.

ఉండి నియోజకవర్గ పరిధిలోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పోస్టులు భర్తీ చేసిన వెంటనే గంజాయి సరఫరా, విక్రయంపై డేగ కన్ను వేసి కఠిన చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేస్తానని చెప్పారు. స్మశానాలతో పాటు ఖాళీ లేఅవుట్లు, రైల్వే ట్రాక్ లు అడ్డగా మార్చుకొని గంజాయి సరఫరా చేస్తుండగా, దాన్ని సేవించేవారు అక్కడికి చేరుకుంటున్నారని తెలిపారు. ఒక శాసనసభ్యుడిగా గంజాయిని అరికట్టే బాధ్యతను పూర్తిగా పోలీసుల మీదే వదిలి వేయకుండా, అవసరమైతే నేను ఒక ప్రైవేట్ టీం ఏర్పాటు చేసి, సేవించే వారిని, విక్రయించే వారిని పట్టిస్తాను.

ఈ ప్రైవేట్ టీం సభ్యులు గంజాయి సేవించే బ్యాచ్ తో కలిసిపోయి సమాచారాన్ని అందిస్తారన్నారు. పోలీస్ స్టేషన్లో సరిపోను సిబ్బంది లేరని... సిబ్బంది లేకపోవడం వల్ల కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గంజాయి అనే భూతాన్ని అరికట్టాల్సిన అవసరం ఉంది. భీమవరం శాసనసభ్యుడి తో కూడా ఈ విషయమై చర్చిస్తాను. ఉండి నియోజకవర్గం భీమవరం చుట్టూ ఉందని , భీమవరం, పాలకోడేరు వేరువేరు పోలీస్ సర్కిళ్లు అయినప్పటికీ, ఇద్దరితో ఒక జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఇంట్లో కూడా కొంతమంది గంజాయి మొక్కలను పెంచుతున్నట్లుగా తెలిసిందన్నారు. ముఖ్యమంత్రిని కలిసినప్పుడు కూలం కషంగా ఈ విషయాలపై చర్చించనున్నట్లు తెలిపారు. అంతకుముందే గంజాయిని అరికట్టడానికి మనం ఏం చేశామన్నది ముఖ్యమని పేర్కొన్న ఆయన, గంజాయిని సేవించేవారు, విక్రయించే వారు ఎవరైనా పార్టీలకతీతంగా వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలను ఇస్తానని తెలిపారు.

### ఒక్కొక్కటిగా అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తున్నాం

ఉండి నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తున్నామని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. 25 రోజుల వ్యవధిలో ఉండి పట్టణ కేంద్రంలోని అబ్బయ్య రాజు పార్క్‌ను అభివృద్ధి చేసి, స్వాతంత్ర దినోత్సవం రోజున కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. పిచ్చి మొక్కలతో, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా, శిథిలావస్థాకు చేరిన అబ్బయ్య రాజు పార్కును స్థానికుల సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

పాలకోడేరు స్కూల్‌ను కూడా స్వాతంత్ర దినోత్సవ రోజున ప్రారంభించాం. సెప్టెంబర్ 5వ తేదీ నాటికి మిగతా 15 పాఠశాలలోని అభివృద్ధి చేసిన క్రీడా ప్రాంగణాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఉండి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం 50 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని రెండు స్కూళ్లలో మాత్రమే స్థానిక రాజకీయాల కారణంగా ఆలస్యం జరిగిందన్నారు.

వర్షాల కారణంగా మంచినీటి పైప్ లైన్ మరమ్మత్తుల కార్యక్రమం కాసింత ఆలస్యం అయ్యిందని తెలిపారు. ఆగస్టు నెల ఆఖరు నాటికి, సెప్టెంబర్ లోగా ఆకివీడు వరకు అన్ని హ్యాబిటేషన్లకు మంచినీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పక్క నియోజకవర్గ పరిధిలోని మూడు గ్రామాలకు ఇప్పటికే మంచినీటి సరఫరా జరుగుతోందన్నారు.

ఉండి సబ్ కెనాల్ పూర్తిగా మట్టితో కూరుకుపోయిందని, పూడిక తీయడానికి వీలు లేకుండా గట్లపై బడ్డీ కొట్టులు వెలిశాయన్నారు. పాముల పర్రు గ్రామానికి పూర్తిగా కలుషితమైన నీరు సరఫరా అవుతుందని, దీనివల్ల గ్రామస్తులు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ గట్లను ఆక్రమించి బడ్డీ కొట్టులను ఏర్పాటు చేసిన వారిని స్వచ్ఛందంగా షాపులను తొలగించాలని సూచించగా 60 శాతం మంది అంగీకరించారు.

మిగిలిన వారు కూడా స్వచ్ఛందంగా బడ్డీ కొట్టులను తొలగిస్తే మంచిది. లేకపోతే వాటిని బలవంతంగా తొలగించాల్సి వస్తుంది. బడ్డీ కొట్టుల వారి కోసం 1500 మంది గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టలేమని రఘురామ కృష్ణంరాజు స్పష్టం చేశారు. కెనాల్ ఒక కిలోమీటర్ మేర పూడుకపోయిందని, మూడు రోజుల్లో పూడిక తీత పనులను పూర్తి చేసి, గ్రామస్తులకు మంచినీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఉండి పార్క్ అభివృద్ధి స్ఫూర్తితో కొల్లేరు లోని కాటన్ పార్కును రెండవ దశలో అభివృద్ధి చేస్తామన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తి అయిన వెంటనే, ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రి వద్దనున్న డంపింగ్ యార్డ్ లో గత 15 రోజుల నుంచి చెత్త వేయడం నిలిపి వేయించినట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు. డంపింగ్ యార్డ్ ను ఇప్పుడు అక్కడి నుంచి ఎత్తివేసే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలోని నూతన బ్లాక్ సెప్టెంబర్ నాటికి పూర్తిచేసి ఆసుపత్రి సేవలను మరింత విస్తృతపరచనున్నట్లు వెల్లడించారు.

ఉండి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలను కూడా నూతన భవనాలలోకి మార్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అసంపూర్తిగా మిగిలిన భవనాలను పూర్తి చేసి, ఎమ్మార్వో కార్యాలయాలతో పాటు పోలీస్ స్టేషన్లను కూడా నూతన భవనాలలోకి మార్చనున్నట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు.

ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో చేపట్టిన భవనాలు కొన్ని లక్ష, రెండు లక్షల రూపాయలు వెచ్చిస్తే పూర్తవుతాయి. వాటిని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నాం. ప్రభుత్వ కార్యాలయాలకు ఏదైనా సమస్యలపై వెళ్లిన వారికి, అక్కడ పని జరుగుతుందని నమ్మకాన్ని కలిగించడానికి మంచి పని చేసే వాతావరణాన్ని నెలకొల్పనున్నట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు.

పాలకోడేరు ఎమ్మార్వో కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చడం జరిగిందన్నారు. స్థానికంగా రెండు సచివాలయ కేంద్రాలు ఉండగా ఒక కేంద్రంలోనే సిబ్బందిని పూర్తిగా అడ్జస్ట్ చేసి, రెండవ దాన్ని ఎమ్మార్వో కార్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు. పాలకోడేరు రోడ్డు కిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. రోడ్డు కిరువైపులా ఏపుగా ఎదిగే మొక్కలు నాటాలని నిర్ణయించాము .

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 17, ఆగస్టు 2024

## ‘ఆయ్’ కథకి థియేటర్స్‌లో ఆడియెన్స్ఎంజాయ్ చేస్తున్నారు

### - నిర్మాత బన్నీ వాస్

నార్నే నితిన్, నయన్ సారికలు హీరో హీరోయిన్లు జీఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా వచ్చిన చిత్రం ‘ఆయ్’. ఈ సినిమాకు అంజి కే మణిపుత్ర దర్శకత్వం వహించారు. ఆగస్ట్ 15న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేశారు. సినిమా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ సందర్భంగా నిర్మాత బన్నీ వాస్ మీడియాతో మాట్లాడుతూ ‘ఆయ్’ సినిమాకు సంబంధించిన విశేషాలను తెలియజేశారు..

– అనీల్ రావిపూడిగారి డైరెక్షన్ టీమ్‌లో డైరెక్టర్ అంజిగారు చాలా సినిమాలకు వర్క్ చేశారు. మా కో ప్రొడ్యూసర్స్ రియాజ్, భాను ఈ స్క్రిప్ట్‌ను నా దగ్గరకు తీసుకొచ్చారు. అమలాపురం కుర్రాడు కథ వినాలని కో ప్రొడ్యూసర్స్ చెప్పారు. వాళ్లేమో నాకు మంచి మిత్రులు కావటంతో సరే విందామని కూర్చున్నాను. రెండున్నర గంటలు నాన్‌స్టాప్‌గా నవ్వాను. కూకట్ పల్లిలో విశ్వనాథ్‌లో సినిమా రిలీజ్ తర్వాత ఆడియెన్స్‌తో కలిసి చూస్తున్నప్పుడు నా ఎదురు సీట్‌లో ఉన్న వ్యక్తి నవ్వలేక లేచి నిలుచున్నాడు. అప్పుడర్థమైంది. నేను కథ విన్నప్పుడు నేను ఏదైతే ఫీలయ్యానో అది నిజమైందనిపించింది. నేను కథ విన్నప్పుడు ఎలాగైతే ఎంజాయ్ చేశానో దాన్ని స్క్రీన్ పై చూసి ఆడియెన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. అప్పుడే గట్టిగా కొట్టేశామనిపించింది. ఫస్టాఫ్ చివరి అర్థగంట థియేటర్స్‌లో ఒకటే నవ్వులు.

– సినిమాలో పాత్రలనంతా డిజైన్ చేసింది అంజిగారే. తనది అమలాపురం దగ్గరలోని చిన్న పల్లెటూరు. అందువల్ల అక్కడి పాత్రలను సహజంగా ఉండేలా రాసుకున్నారు. నేను కూడా అదే ప్రాంతంలో పుట్టి పెరగటం వల్ల ఆయన చెప్పగానే కనెక్ట్ అయ్యాను. సాధారణంగా మనం సినిమాల గురించి మాట్లాడుకునేటప్పుడు మలయాళం వాళ్లు చాలా నేచురల్‌గా చేస్తారని అంటుంటాం. అలాంటి సినిమా మనం ఎందుకు చేయకూడదనుకున్నాను. అందుకనే అంజి ఈ కథను ఫిబ్రవరిలో చెబితే ఎండాకాలంలో షూట్ చేస్తే ఎండ ఎక్కువగా ఉంటుందని, వర్షాలు పడే వరకు.. ఆగాను. ఆగస్ట్‌లో షూటింగ్ స్టార్ట్ చేశాం. సినిమాలో ఎండ ఉంటే అది సినిమాకు కరెక్ట్ కాదని షూటింగ్‌ను ఆపేసిన రోజులు కూడా ఉన్నాయి. చాలా ఎఫర్ట్ పెట్టి చేశాం.



– నార్నే నితిన్ పెద్ద ఫ్యామిలీ నుంచి వస్తున్న హీరో. ఈ సినిమా చేయటానికి ముందు మ్యాడ్ రిలీజ్ కాలేదు. హీరోగా తను చేస్తున్నారంటే వాళ్లకు కమర్షియల్‌గా కొన్ని ఆలోచనలుంటాయని అనుకున్నాను. కానీ తనకు ఏ సినిమా వర్కవుట్ అవుతుందనే విషయం బాగా తెలుసు. గ్రౌండెడ్ పర్సన్. జడ్జిమెంట్ బావుంది.

## ఉత్తమ నటుడుగా రిషభ్ శెట్టి

### - 70వ జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రకటించన కేంద్రం

కేంద్ర ప్రభుత్వం 70వ జాతీయ చలన చిత్ర అవార్డులను శుక్రవారం ప్రకటించింది. కన్నడ సూపర్ డూపర్ హిట్ మూవీ ‘కాంతార’కు అవార్డుల పంట పండింది. ఉత్తమ ప్రేక్షకాదరణ పొందిన చిత్రంగా ఈ సినిమా నిలిచింది. రిషభ్ శెట్టి ఉత్తమ నటుడి అవార్డును కైవసం చేసుకున్నారు. మలయాళ చిత్రం ‘అట్టం’ జాతీయ ఉత్తమ చిత్రంగా నిలిచింది. అవార్డుల వివరాలివి...

బెస్ట్ సినిమాటోగ్రఫీ – రవివర్మన్ (పొన్నియన్ సెల్వన్ –1)
బెస్ట్ మ్యూజీషియన్ – శివ, ప్రీతమ్ (బ్రహ్మాస్త్ర)
బెస్ట్ రీ రికార్డింగ్ – ఏఆర్ రెహమాన్ ( పొన్నియన్ సెల్వన్ 1)
బెస్ట్‌కొరియోగ్రాఫర్స్–జానీమాస్టర్,సతీష్‌కృష్ణన్( తిరుచిత్రాంబలం)
బెస్ట్ యాక్షన్ డైరెక్టర్ – అన్బరివు (కేజీఎఫ్ )
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– తెలుగు – కార్తికేయ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– తమిళ్– పొన్నియన్ సెల్వన్ –1









ఉత్తమ నటుడు – రిషభ్ శెట్టి ( కాంతార)
ఉత్తమ నటి – నిత్య మీనన్ ( తిర చిత్రాంబలం), మానసి పరేఖ్ (కఛ్ ఎక్స్ ప్రెస్)
ఉత్తమ సహాయ నటుడు – పవన్ రాజ్ మల్హోత్రా (ఒరియా )
ఉత్తమ నటి సహాయ నటి – నీనా గుప్తా (ఉంచాయి)
ఉత్తమ దర్శకుడు – సూరజ్ బర్జాత్యా (ఉంచాయి)
బెస్ట్ పాపులర్ ఫిల్మ్ – కాంతార (కన్నడ )
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– కన్నడ – కేజీఎఫ్ 2
ఉత్తమ ప్రాంతీయ చిత్రం – మళయాలం– సౌదీ వెళ్లక్క
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– ఒరియా– ధమన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– మరాఠీ– వాల్వీ
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– హిందీ– గుల్ మొహర్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– బెంగాలీ– కబేరీ అంతర్దాన్
ఉత్తమ ప్రాంతీయ చిత్రం– పంజాబీ– బాగీ డీ దీ



## భారీ యుద్ధ సన్నివేశం చిత్రీకరణలో పవర్ స్టార్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ‘హరి హర వీర మల్లు’ చిత్రం ప్రకటించిన నాటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. అయితే అనుకోని కారణాలతో గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న చిత్ర బృందం ఇప్పుడు వరుస అప్డేట్లను ప్రేక్షకుల కోసం విడుదల చేస్తూ వస్తోంది. అందులో భాగంగా ఒక కీలకమైన అప్డేట్‌ని తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్‌ను ఆగస్టు 14న తిరిగి ప్రారంభించినట్టు తాజాగా చిత్ర బృందం వెల్లడించింది. అలాగే ఈరోజు ప్రముఖ యాక్షన్ దర్శకుడు స్టంట్ సిల్వ ఆధ్వర్యంలో ఒక భారీ యుద్ధ సన్నివేశం చిత్రీకరణ ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ భారీ యుద్ధ సన్నివేశ చిత్రీకరణలో సుమారు 400–500 మంది ఫైటర్లు మరియు జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటున్నారు. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. జనసేన పార్టీ అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా ఆయన ప్రజాసేవకు తన సమయాన్ని కేటాయిస్తున్నారు. అదే సమయంలో తాను అంగీకరించిన సినిమాలను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. పవన్ కళ్యాణ్ కూడా మరికొద్ది రోజుల్లో ‘హరి హర వీర మల్లు’ చిత్రీకరణలో పాల్గొంటారని చిత్ర బృందం వెల్లడించింది. మునుపెన్నడూ చూడని విధంగా పవన్ కళ్యాణ్‌ని ఒక అద్భుతమైన యోధుడిగా ప్రేక్షకులు ముందుకు తీసుకువచ్చేలా ఈ యుద్ధ సన్నివేశాలను చిత్రీకరించేందుకు గాను నిర్మాణ సంస్థ భారీ షెడ్యూల్ ను ప్లాన్ చేసింది.

పవన్ కళ్యాణ్ తన నట జీవితంలో మొదటిసారిగా చారిత్రాత్మక యోధుడుగా కనిపించ నున్నారు. త్వరలోనే ‘హరి హర వీర మల్లు పార్ట్–1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్’తో ప్రేక్షకులందరికీ ఒక సరికొత్త అనుభూతిని పంచేందుకు సిద్ధమవుతున్నారు.

## “తంగలాన్” హయ్యెస్ట్ ఓపెనింగ్స్ సాధించడం సంతోషంగా ఉంది

### - నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా

చియాన్ విక్రమ్ హీరోగా నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ “తంగలాన్” ఈ నెల 15న థియేటర్స్ లోకి వచ్చి అన్ని చోట్ల నుంచీ బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించగా..నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు. “తంగలాన్” సినిమాకు వస్తున్న హ్యూజ్ రెస్పాన్స్ పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా. ఒక మంచి సినిమాను ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకాన్ని “తంగలాన్” నిలబెట్టిందని ఆయన అన్నారు. తాజా ఇంటర్వ్యూలో “తంగలాన్” సినిమా సక్సెస్ గురించి నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా మాట్లాడారు.

– “తంగలాన్” సినిమాకు మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయి. మేము ఇంత భారీ ఓపెనింగ్స్ తెలుగులో ఎక్స్ పెక్ట్ చేయలేదు. మేము అనుకున్న దానికంటే రెట్టింపు కలెక్షన్స్ వస్తున్నాయి. కలెక్షన్స్ తో మేము ఆశ్చర్యపోతున్నాం. ఏ, బీ, సీ సెంటర్స్ అన్నింటా మంచి వసూళ్లు వస్తున్నాయి. చియాన్ విక్రమ్ గారి కెరీర్ లో ఇవే హయ్యెస్ట్ ఓపెనింగ్స్. 200 కోట్ల రూపాయల వరకు రాబడుతుందని ఆశిస్తున్నాం. అందుకే టీమ్ థియేట్రికల్ విజిట్ కు వెళ్తున్నారు. ఆడియెన్స్ కు తంగలాన్ ను మరింత చేరువచేయాలని ప్రయత్నిస్తున్నాం. విక్రమ్ గారు కూడా తెలుగులో బాగా ప్రమోట్ చేస్తున్నారు. హైదరాబాద్ తో పాటు విజయవాడ కూడా వెళ్లారు. తమిళంలో తంగలాన్ తో పాటు డీమాంటీ కాలనీ 2 కూడా రిలీజైంది. తంగలాన్ కు బిగ్ ఓపెనింగ్స్ వచ్చాయి. డీమాంటీ కాలనీ 2 కూడా బాగానే ఆడుతోంది.

– తెలుగులో మాతో పాటు 15న రిలీజైన అన్ని సినిమాలూ బాగా ఆడాలని కోరుకున్నాను. ఇప్పుడూ అదే మాట చెబుతున్నా. తంగలాన్ కు థియేటర్స్ పెరుగుతున్నాయి. అన్ని ఏరియాల్లో స్క్రీన్స్ యాడ్ చేస్తున్నారు. హిందీలో మూడు బిగ్ ఫిల్మ్స్ రిలీజ్ అయ్యాయి. అందుకే అక్కడ రిలీజ్ 30వ తేదీన చేస్తున్నాం. మిగతా అన్ని భాషల్లోనూ 30న తంగలాన్ రిలీజ్ కు రాబోతోంది.

– మా సంస్థ నుంచి బడ్డీ, తంగలాన్ రెండూ భిన్నమైన సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. నిర్మాతగా నేనెప్పుడూ దర్శకుడినే నమ్ముతాను. ఆ తర్వాత స్క్రిప్ట్. పా



రంజిత్ గారు ఎంత బాగా మూవీ చేయగలరో నాకు తెలుసు. నాకు చియాన్ విక్రమ్ గారితో మూవీ చేయాలనే డ్రీమ్ ఉండేది. విక్రమ్ గారు తంగలాన్ చేసేందుకు ముందుకు రావడం ఇంకా సంతోషంగా అనిపించింది. ఈ మూవీ సక్సెస్ తర్వాత విక్రమ్ గారి ఇంటికి బొకే పంపాను. ఆయన ఫోన్ చేసి మాట్లాడారు. కలెక్షన్స్ ఎలా ఉన్నాయి కనుక్కున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144